కామధేను నారీస్ ఫస్ట్‌ఫ్లోర్ కామధేను టెక్స్‌టైల్ కాంప్లెక్స్, బిసెంట్‌రోడ్, విజయవాడ-2
వెళ్ళ... శుభవేడుకలకు ప... ల ప్రఖ్యాతచీరల ... క షోరూమ్!
మనుషులు మెచ్చే, మనోహరమైన డిజైన్లు ఎన్నో మరెన్నో!
ఆందానికి హొందానిచ్చే ప్రముఖబిల్లుల హుకీరంగులు మరియు వస్త్రాంగులకు ప్రఖ్యాతి గాంచిన షోరూమ్
కామధేను టెక్స్‌టైల్ కాంప్లెక్స్ బిసెంట్‌రోడ్ విజయవాడ-2.

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన అగ్రశ్రేణి దినపత్రిక

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

ఒక్కపలుకుచాలు పరిమళాలుచిలుకు
త్రివేణి TRIVENI
తేపి వక్కపొడి
కోటిదివ్విజలు
మక్కువతో కోరుకొనేది
త్రివేణి సదరన్ సర్క్యులేటింగ్ కో.

ANDHRA PATRIKA | Simultaneously Published From HYDERABAD & VIJAYAWADA | Regd. H/HD-231

సంపుటం: 77 సంచిక: 248 | ఉదయం | హైదరాబాదు ఆదివారం 9-12-90 | పుటలు: 6 + ఆదివారం అప్లోడవేదిక వెల: 1-75 పైసలు (విమానంద్వారా సర్వత్రి 50 పైసలు అదనం)

ఆగడాలను అరికట్టడానికి ప్రత్యేకదళాలు

సహాయానికిసహాయ్‌హామీ

హైదరాబాద్, డిసెంబర్ 8: మతపరమైన హింసాకాండ, ఉగ్రవాదుల ఆగడాలను అరికట్టడానికి ప్రత్యేక దళాలను రూపొందించాలని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి శ్రీ సుబోధ్ కాంత్‌సహాయ్ సూచించారు.

రాష్ట్రముఖ్యమంత్రి డా.చెన్నారెడ్డితో శనివారంనాడు సచివాలయంలో చర్చలు జరిపిన సందర్భంగా ఆయన రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితులను సమీక్షించారు. మతపరమైన హింసాకాండ, ఉగ్రవాదుల ఆగడాలను అరికట్టడానికి నెలకొల్పే దళాలు తమ ప్రభావాన్ని వారు గుర్తించేలా చేయాలని శ్రీ సహాయ్ అన్నారు.

ముఖ్యమంత్రితో చర్చలు జరిపిన అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణలో ప్రభుత్వం పాత్రను ప్రశంసించారు. నగరంలోని పాతబస్తీలోని పరిస్థితులను గురించి ప్రస్తావిస్తూ ఇలాంటి దేశం అంతటా వినవస్తున్నాయని ఆయన అన్నారు.

హైదరాబాద్ వాసులలో సహజీవనచరిత్ర ఎంతో వుందని, మతసామరస్యంతో కూడిన ప్రత్యేక సంస్కృతి వుందని ఆయన అన్నారు. అయితే కొందరు ఈ సంస్కృతిని దెబ్బతీస్తున్నారని, ఈ విషయాన్ని హైదరాబాద్ ప్రజలు ఆలోచించాలని శ్రీ సహాయ్ విజ్ఞప్తి చేశారు. మతపరమైన కేన్సర్‌ను తుడిచిపెట్టకపోతే అది సమాజాన్నే తుడిచిపెట్టేస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ పరిస్థితులను చక్కదిద్దడానికి ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తగిన వ్యక్తి అని ఆయన అనన్నారు.

అప్పుడు ముఖ్యమంత్రితో శ్రీ సహాయ్ "మీరు మా సేవలను ఉపయోగించుకోవచ్చు. మీరు కోరిన సహాయాన్ని అందిస్తాం" అని అన్నారు. "మీ హయాంలో ఉగ్రవాదనిరోధానికి ఊపు రావాలి. మీరు ఆ పని చేయగలరనే సందేశం వారికి అందాలి" అనికూడా ఆయన అన్నారు.

శ్రీ సహాయ్‌తో చర్చల అనంతరం ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ కర్ఫ్యూ అమలులోవున్న పాతబస్తీలో పరిస్థితి ఉద్రిక్తంగా వున్నప్పటికీ అదుపులోనే వుందని తెలిపారు. శుక్రవారంనాటి హింసాసంఘటనలు, కత్తిపోట్ల సంఘటనలలో 13 మంది మరణించగా 59 మంది గాయపడ్డారని ఆయన చెప్పారు.

ఈ సంఘటనల్లో మహిళలు, పిల్లలు ఎవరూ మరణించలేదని, అయితే ఒక మహిళ, అయిదుగురు పిల్లలు గాయపడ్డారని ఆయన వివరించారు. ఈ హింసాకాండలో రాష్ట్రం పెటుపల మండి వచ్చినవారి పాత్రను కొట్టివేయలేమని ఆయన ఒక ప్రశ్నకు జవాబుగా అన్నారు.

ఈ సంఘటనల్లో ఏ రాజకీయపక్షాన్నైనా సంబంధం వుందా అనే ప్రశ్నకు సమాధానం యివ్వడానికి ఆయన నిరాకరించారు.

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డితో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి శ్రీ సుభోద్‌కాంత్‌సహాయ్, చిత్రంలో డి.జి.పి. శ్రీ ప్రభాకరరావు వున్నారు.

మరీఇంతఘోరమా!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 8: రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షించడంలోను, జంటనగరాలలో మత మర్షణలను అరికట్టడంలో రాష్ట్రప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, ప్రజలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వం ఎవరికోసం పాలన చేస్తున్నదని నేషనల్ ఫ్రంటు అధ్యక్షుడు, ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎన్టీరామారావు ప్రశ్నించారు.

శనివారం అబిడ్స్‌లో ఆయన పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ప్రజలు ఐదేళ్లపాటు కాంగ్రెస్‌పార్టీకి అధికారాన్ని కట్టబెడితే కనీసం ప్రజలకు రక్షణ, కూడా కల్పించలేని ప్రభుత్వం పాలనను సాగించడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటని అన్నారు.

ప్రజాస్వామికంగా ఎన్నుకున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయమని తాము కేంద్రాన్ని కోరడంలేదని, అస్సాం, తమిళనాడు రాష్ట్రాలలో నెలకొన్న పరిస్థితులను చూసి ఆ రెండు ప్రభుత్వాలను హెచ్చరించిన కేంద్రప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో నెలకొన్న పరిస్థితులను చూస్తున్నట్లు తమ పార్టీ భావిస్తున్నదని ఆయన తెలిపారు.

రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షించలేమని ప్రభుత్వాన్ని తప్పుకోమని తాము అనడంలేదని "ప్రజలు కాంగ్రెస్ పార్టీవారికి వోట్లు ఇచ్చారు. వారు తప్పుకుంటారో ఏమి చేసుకుంటారో వారే నిర్ణయించుకోవాలి" అని ఆయన అంటూ

ప్రజలకు రక్షణ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని ఆయన అన్నారు.

అధికారంలో ఎంతో అనుభవం కలవారు ఉన్నారని, మేము ఉన్నాం మీకందరికి రక్షణ కల్పిస్తామని చెప్పే పరిస్థితిలో వారు ఉండటం శోచనీయమని శ్రీ ఎన్టీఆర్ అన్నారు.

భయభ్రాంతులతో పాతనగరం కుమిలిపోతున్నదని, అల్పసంఖ్యాకులైనముస్లింలు అల్లాడిపోతున్నారని వారందరికి ప్రభుత్వం ఏవిధమైన రక్షణ కల్పిస్తుందని తమ పార్టీ అడుగుతున్నదని ఆయన అన్నారు.

20 రోజుల క్రితంవరకు జంటనగరాలలో కర్ఫ్యూ విధించి ప్రజలలో భీభత్స వాతావరణాన్ని సృష్టించి మళ్లీ కర్ఫ్యూ విధించారని, పొట్ట చేతబట్టుకుని బ్రతికే పేదప్రజల జీవనానికి అవకాశం లేకుండా ఈ కర్ఫ్యూ పరిస్థితిని కొనసాగిస్తారని ఆయన ప్రశ్నించారు.

పాతనగరంలో ఎవరివల్ల ఈ దారుణ మారణకాండ జరుగుతున్నదనే విషయాలజోలికి తాను వెళ్లదలచుకోలేదని ఇటువంటి పరిస్థితి జరగకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని గత ఏడేళ్ల తెలుగుదేశం పాలనలో ఇటువంటి పరిస్థితి లేదని, మత ఘర్షణలను నివారించడంలో వైఫల్యం ఆచరణలో ఉన్నదని ప్రభుత్వానికి వాటిని నివారించాలనే చిత్తశుద్ధి లేదని ఆయన అన్నారు.

ఇటీవలకాలంలో జంటనగరాలలో మత

(మిగతా 7వ పేజీలో)

సోమవారం వరకూ కర్ఫ్యూ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబర్ 8: పాతబస్తీలో పరిస్థితి ప్రశాంతంగావున్నప్పటికీ ముందుజాగ్రత్త చర్యగా సోమవారం ఉదయం ఎనిమిది గంటలవరకు కర్ఫ్యూ పొడిగించినట్టు నగర పోలీసు కమీషనర్ శ్రీ ఎం.భాస్కరరావు తెలిపారు.

శనివారం సాయంత్రం పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దక్షిణమండలంలోని 20 పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఉదయం ఎనిమిది గంటల నుంచి పదిగంటల వరకు కర్ఫ్యూ సడలిస్తున్నట్టు చెప్పారు.

జనగామలో ఉద్రిక్తత

కానిస్టేబుల్ హత్య

హన్మకొండ, డిసెంబర్ 8:(నవవార్త) నక్సలైట్లు కిడ్నాప్ చేసిన పెడ్‌కానిస్టేబుల్ శ్రీ మహ్మద్‌యాకుబ్‌ను చంపి, అతని శవాన్ని, తరిగొప్పల గ్రామంలోని పోస్టల్ ఆవరణలో పడవేసినట్లు శనివారం తెల్లవారుఝామున పోలీసులు కనుగొన్నారు. శవం మెడపైన ఛాతిపైన గాయాలు.. ట్లు పోలీసులు తెలిపారు.

శ్రీ యాకుబ్ పోలీసుకానిస్టేబుల్‌గా 20 సంవత్సరాలు పనిచేసారు. నర్సంపేట, పోలీసుస్టేషన్‌లో పెడ్‌కానిస్టేబుల్‌గా వున్నారు. శ్రీ యాకుబ్ హత్యకు పోలీసు ఉద్యోగుల సంఘం తీవ్ర నిరసన వ్యక్తం చేసింది.

జనగామ ప్రాంతంలో తీవ్రఉద్రిక్తత నెలకొనివుంది. పోలీసు పికెటింగ్ ఏర్పాటు చేసారు. వాహనాల రాకపోకలు నిలిచిపోవడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

నక్సలైట్లు కిడ్నాప్ చేసిన వారిలో ఇంకా 15 మందిని విడుదల చెయ్యాల్సివుంది.

మానవతా దృష్టితో నక్సలైట్లు వారందరిని వెంటనే విడుదల చెయ్యాలని వరంగల్ జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ విజ్ఞప్తి చేశారు.

ఇది ఇలావుండగా హత్యకు గురైన కానిస్టేబుల్ యాకుబ్ మృతదేహాన్ని పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజలు సందర్శించారు. మృతదేహాన్ని ఊరేగించి ఖననం నన్నాపాలలో నిమగ్నమయ్యారు.

కానిస్టేబుల్ శ్రీ యాకుబ్‌ను నక్సలైట్లు హత్యను జిల్లా పోలీసు ఉద్యోగుల సంఘం తీవ్రంగా ఖండించింది. నక్సలైట్ల డిమాండ్లను ప్రభుత్వం ఒప్పుకుని కళ్యాణం చంద్రమౌళిని విడుదల చేసినప్పటికీ, కిడ్నాప్ చేసిన కానిస్టేబుల్‌ని ఇలా హత్య చేయడం అమానుషమని, పోలీసులను మానసికంగా కుంగదీసి నక్సలైట్లు వారిని రెచ్చగొడుతున్నారని ఉద్యోగుల సంఘం తీవ్రంగా ఆరోపించింది. పౌరహక్కుల సంఘం, 'కానిస్టేబుల్ హత్యలవల్ల, వరంగల్ ప్రజానీకం తీవ్ర నిరసన వ్యక్తం చేసింది.

అప్రతిష్ఠపాలు చేయడానికే దాడులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబర్ 8: ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాలుచేయాలని పాతనగరంలో ఒక పద్ధతిప్రకారం కొన్నిశక్తులు అమానుషదారుణమారణకాండను సృష్టిస్తున్నాయని కాంగ్రెస్‌పార్టీకి చెందిన ఆరుగురునాయకులు ఆరోపించారు.

శనివారం కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ కార్యాలయంలో పార్లమెంటు సభ్యులు శ్రీ కాసుకృష్ణారెడ్డి, శాసన సభ్యులు శ్రీయుతులు ఎం.కోదండరెడ్డి, కె.వీరారెడ్డి, గోవర్ధనరెడ్డి, మాజీ మంత్రి శ్రీ లక్ష్మీనారాయణయాదవ్, ఐసిసి(ఐ) సంయుక్త కార్యదర్శి శ్రీ పి.సుధాకరరెడ్డి ప్రభృతులు పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ పాతనగరంలో మారణకాండపై ప్రభుత్వం వెంటనే సమగ్రమైన దర్యాప్తు జరిపించి ఈ మారణకాండకు పాల్పడిన వారు ఏ రాజకీయపార్టీ వారు అయినప్పటికీ ఎంత పెద్దవారు అయినప్పటికీ కఠినమైన చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పాతనగరంలో ఉద్దేశపూర్వకంగా పని గట్టుకుని ప్రభుత్వంపై బురదచల్లడానికి ఈ దారుణఘోర అకృత్యానికి కొన్ని శక్తులు పాల్పడ్డాయని సామాన్యప్రజలు కూడా అంటున్నారని వారు తెలిపారు.

నిన్న పాతనగరంలో జరిగిన సంఘటన అతి పాశవికసంఘటన అని ఏమాత్రం మానవత్వంలేని చర్యగా కనిపిస్తున్నదని వారు అన్నారు.

ఈ సంఘటనల వెనుక కాంగ్రెస్‌పార్టీలోని అసమ్మతివాదుల హస్తం ఉన్నట్లు తాము అనుకోవడంలేదని వారు ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

ఈ సంఘటనలలో పోలీసుల అసమర్థతవుంటే వారిపై చర్య తీసుకోవాలని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా సమగ్రమైన విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు.

పాతనగరంలో పసిపిల్లలనుకూడా విడిచి

(మిగతా 7వ పేజీలో)

చెన్నానుడిస్మిస్‌చేయండి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 8: శాంతిభద్రతలను పరిరక్షించడంలోను, మతసామరస్యాన్ని కాపాడడంలోనూ డా. చెన్నారెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలమైన దృష్ట్యా తక్షణమే ఈ ప్రభుత్వాన్ని డిస్మిస్‌చేసి రాష్ట్రంలో రాష్ట్రపతిపాలన విధించాలని శాసనసభలో బి.జె.పి.పక్ష నాయకుడు శ్రీ సి.హెచ్.విద్యాసాగర్ రావు డిమాండ్ చేశారు. శనివారం నాడు బి.జె.పి. నగరశాఖ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పత్రికాప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదేళ్ళపాటు ప్రభుత్వం వుండాలనే ప్రజలు కాంగ్రెస్‌ను ఎన్నుకున్నారని దానిని బి.జె.పి. ఇన్నాళ్ళూ గౌరవించిందని అయితే పరిస్థితులు చేయిదాటిపోతున్న దృష్ట్యా రాష్ట్రంలో రాష్ట్రపతిపాలన విధించాలని తాము డిమాండ్ చేస్తున్నట్లు శ్రీ విద్యాసాగరరావు వివరించారు.

సంవత్సరకాలంగా డా.చెన్నారెడ్డి పాలనావ్యవహారాల ధోరణిని పరిశీలించిన మీదట ఆయన ఒక త్రిముఖవ్యూహాన్ని రూపొందించుకున్నట్లు స్పష్టమవుతోందని ఆయన అన్నారు. ఈ వ్యూహంలో మొదటిది తన ముఖ్యమంత్రి పదవిని దక్కించుకోడానికి మద్దతుదార్ల సమీకరణ చేయడంకాగా రెండవది ఒకవేళ అసమ్మతివాదులు విజయంసాధించినప్పటికీ వారికి రాష్ట్రాన్ని పాలించే అవకాశం లేకుండా చేయడమని ఇక చివరిదిమున్నువుడే ఇల్లు చక్కబెట్టుకునేరీతిలో విశృంఖలంగా అవినీతికి పాల్పడడం మూడవ ఎత్తుగడగా శ్రీ విద్యాసాగరరావు అభివర్ణించారు.

శుక్రవారం ఉదయంనుండి నగరంలో జరుగుతున్న సంఘటనలపై హైకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించి వాటికి బాధ్యులెవరో నిగ్గుతేల్చాలని ఆయన డిమాండ్ చేశారు.

పోలీసు యంత్రాంగం బలహీనంగా ఉన్నందునే శాంతిభద్రతల పరిస్థితిని నియంత్రణ చేయలేక పోయినట్లు స్వయంగా ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి గారే అంగీకరించారని చెబుతూ యుద్ధప్రాతిపదికన పోలీసు వ్యవస్థను పటిష్ఠం

(మిగతా 7వ పేజీలో)

చెన్నాసర్కార్ బేకార్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 8: "రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి. ముఖ్యంగా జంటనగరాల్లో పరిస్థితి పూర్తిగా విషమించింది. దీనికంతటికి రాష్ట్రప్రభుత్వ వైఫల్యమే కారణం" అన్నారు పార్లమెంట్ సభ్యులు, ప్రముఖ సినీనటులు కృష్ణ. శుక్రవారం సాయంత్రం తమ స్టూడియోలో ఏర్పాటుచేసిన పత్రికావిలేఖరుల సమావేశంలో కృష్ణ రాజకీయాలపై అడిగిన పలుప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించడానికి పోలీసులు బాధ్యత వహించాలా, రాష్ట్రప్రభుత్వమా? అని ప్రశ్నించినప్పుడు "పోలీసులదెప్పుడూ బాధ్యత వుండదు. వాళ్లు సిన్సియర్‌గానే చేస్తారు. ప్రభుత్వమే పూర్తిబాధ్యత వహించాలి" అన్నారు కృష్ణ.

ప్రస్తుతం శ్రీ చెన్నారెడ్డి నాయకత్వం మారాలంటూ అసమ్మతివర్గం అధిష్ఠానవర్గంపై వత్తిడి తెస్తున్నారు. ఈ దశలో మీరు ఏవర్గంవైపు వున్నారు? అని అడిగిన ప్రశ్నకు కృష్ణ సూటిగా సమాధానం చెప్పకుండా "నేను రాజీవ్‌గాంధీగారి పాలసీ నచ్చి రాజకీయాల్లోకి వచ్చాను. ఆయనమీద వున్న నమ్మకంతో, కాంగ్రెస్ (ఐ) పార్టీమీద వున్న అభిమానంతో ఆ పార్టికి ప్రచారం చేశాను. అది శ్రీ రాజీవ్‌గాంధీగారి ప్రోత్సాహంవల్ల జరిగింది. ఆ రకంగా నేను 84నుంచి కాంగ్రెస్‌పార్టీతో సంబంధం పెట్టుకున్నాను. పదవిని ఆశించిమాత్రం రాజకీయాల్లోకి రాలేదు. ప్రారంభంలో ప్రచారానికే మాత్రమే పరిమితమైన నేను రెండుసార్లు శ్రీ రాజీవ్‌గాంధీ ప్రోద్బలంతో ఎం.పి.గా నిలబడాల్సి వచ్చింది.ఆ పదవికి నేను ఎంపికకావడంతో కాంగ్రెస్‌పార్టీలో నిధినిర్వాహణ వ్యక్తిగా కలిసిపోయాను. అప్పుడు ఇప్పుడు నా జీవితాంతం నేను శ్రీ రాజీవ్‌గాంధీగారి విధేయుడిగానే వుంటాను. ఆయన పార్టీశ్రేయస్సు కోసం ఏంచెబితే అదేచేస్తాను. అంతే తప్ప మురారాజకీయాల్లోకి తలదూర్చే వ్యక్తినికాదు"

(మిగతా 7వ పేజీలో)

నగరహింసపై శ్వేతపత్రం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 8: పోలీసుకాల్పుల్లోపాతనేరస్తుడు 'మహ్మద్ సర్దార్' మరణించిన దరిమిలా అక్టోబర్ 10వ తేదీ నుండి నేటి వరకూ నగరంలో జరిగిన హింసాత్మక సంఘటనలపై వివరణ యిస్తూ ప్రభుత్వం వెంటనే ఒక 'శ్వేతపత్రం' విడుదల చేయాలని బి.జె. పి. నాయకులు శ్రీయుతులు బద్దం పాల్‌రెడ్డి, చండారు దత్తాత్రేయ డిమాండ్ చేశారు. శనివారంనాడు బి.జె.పి. నగరశాఖా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత రెండు నెలల కాలంలోనే

బి.జె.పి. డిమాండ్

నగరంలో 75 మంది వరకు మతహింసాగ్నికి బలైపోయారని, కేవలం డిసెంబర్ 4వ తేదీ నుండి 8వ తేదీలోపే 24 హత్యలు జరిగాయని వివరిస్తూ వీటికన్నిటికీ ప్రభుత్వ ఉదాసీన నిర్లక్ష్యధోరణే కారణమని విమర్శించారు.

శనివారం ఉదయంకూడా బార్‌కాస్, సబ్జిమండి ప్రాంతాల్లో హింసాకాండ చెలరేగిందని, శాంతిభద్రతలను కాపాడడంలో నగర పోలీసు యంత్రాంగం ఘోరంగా విఫలమైందని శ్రీ బద్దం బాల్‌రెడ్డి ఆరోపించారు.

కనీసం గాయపడినవారైనా పోలీసులు ఆస్పత్రికి తీసుకువెళ్ళడం లేదని, పైగా వారిపైనే తప్పుడు కేసులు బనాయిస్తూ కిరాతకంగా ప్రవర్తిస్తున్నారని శ్రీ బాల్

(మిగతా 7వ పేజీలో)

పాతబస్తీ ప్రశాంతం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 8: శుక్రవారం జరిగిన దారుణ హింసాకాండలో అల్లుడికిపోయిన పాతబస్తీలో శనివారం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతత చోటు చేసుకుంది.

పాతబస్తీలో భారీ పోలీసుబందోబస్తు ఏర్పాటు చేసి కర్ఫ్యూ విధించడంతో శనివారం మధ్యాహ్నం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగలేదు. సాయుధపోలీసులు, స్పెషల్ పోలీసులు అశ్వకదళాలు అప్రమత్తంగా వుంటూ శాంతిభద్రతలను పర్యవేక్షిస్తున్నారు. నగర పోలీస్ కమిషనర్‌తోసహా పలువురు పోలీసు ఉన్నతాధికారులు బందోబస్తును పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ముందుజాగ్రత్త చర్యలుగా దారినపెళ్లే ప్రతి వాహనాన్ని పోలీసులు తనిఖీ చేస్తున్నారు. శుక్రవారం ఉదయం నుంచే ఒక వర్గానికి చెందిన వారు మరోవర్గానికి చెందిన వారి ఇళ్లపై దాడి చేసి ఆస్తులను ధ్వంసం చేస్తున్నప్పటికీ పోలీసులు ప్రేక్షకులుగా మాస్తుండిపోయారని ఉస్మానియా ఆసుపత్రిలో వైద్యపొందుచున్న బాధితులు ఆరోపించారు. నిన్న జరిగిన సంఘటనను తలచుకుంటే క్రూరమృగాలు తమపై పడి దాడిచేసినట్లుగా వుందని, అనలు ఊపిరాడకుండా భయమేస్తుందని వారు విలపించారు. ఉస్మానియా ఆసుపత్రి ఆవరణ అంతా మర్షణలో గాయపడిన వ్యక్తుల కుటుంబాల ఆర్తనాదాలతో, శోకనార్దాలతో నిండిపోయింది. ముఖ్యంగా పోలీసులను ప్రజలు దూషిస్తున్నారు. ఈ విషయమై పోలీసులను ప్రశ్నించగా పై అధికారుల ఆదేశాలు లేనిదే ఎలాంటి నిర్ణయం తీసుకోలేమని వారు అన్నారు. ముఖ్యంగా సంఘవిద్రోహులను ముందుజాగ్రత్త చర్యలుగా అరెస్టు చేస్తే రాజకీయనాయకులు టెలిఫోన్లు చేసి విడిపించుకుపోతున్నారని అలాంటప్పుడు శాంతిభద్రతలు ఎలా పరిరక్షించగలమని ఒక యువపోలీసు అధికారి ఆగ్రహం వ్యక్తపర్చారు. పోలీసులకు పూర్తి అధికారులు ఇస్తే నగరాన్ని రెండు రోజుల్లో అదుపులోకి తీసుకురావచ్చునని పోలీసు ఉన్నతాధికారి ఒకరు పేర్కొన్నారు. వివిధ రాజకీయపార్టీల నాయకులు తమ ఉనికి కాపాడుకునేందుకు మాత్రమే ప్రయత్నిస్తున్నారు గాని శాంతిభద్రతలను పరిరక్షించటానికి ఒక్కరుకూడా ప్రయత్నించడంలేదని పలువురు విమర్శించారు.

శుక్రవారం పాతబస్తీలో జరిగిన అల్లర్లు హింసాకాండకు బాధ్యులైన దుండగులను సుమారు 100 మందిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ దారుణమైన హింసాకాండకు సుమారు 20 మంది అమాయకపౌరులు తమ ప్రాణాలను కోల్పోయారు. దుండగులు చిన్నపిల్లలు, వృద్ధులు అన్న విచక్షణలేకుండా క్రూరత్వంగాల్లాగా ప్రవర్తించారు.

కత్తిపోట్లకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుచున్న ఇద్దరు పసిపావలు మరో పదిమంది పరిస్థితి ఆందళనకరంగా వున్నట్టు ఆసుపత్రి సిబ్బంది తెలిపారు.

పాతబస్తీలో పరిస్థితి భయంకరంగా వుండడంతో సికింద్రాబాద్, చిక్కడపల్లి, నారాయణగూడా, హిమాయత్‌నగర్, నాంపల్లి తక్కిన ప్రాంతాల ప్రజలు ఎప్పుడు ఏమి జరుగుతుందోనన్న భయంతో జీవిస్తున్నారు. ఈ ప్రాంతాల్లోకూడా పోలీసులు ముందుజాగ్రత్త చర్యలుగా గస్తీ దళాలను నియమించారు.

తూర్పుమండలం. డి.సి.పి. శ్రీ ఆర్.సీ తారామారావు విస్తృతంగా బందోబస్తు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

పేదపోలీసులను ఎందుకుచంపుతున్నారు?

హనుమకొండ, డిసెంబర్ 8: నక్సలైట్ల చేతిలో హతుడైన కానిస్టేబుల్ శ్రీ యాకుబ్‌అలీ సమాజం కోసమే మరణించారని, పేదవారికోసం పోరాడుతున్నామంటున్న నక్సలైట్లు పేదవారైన పోలీసులను ఎందుకు చంపుతున్నారని డి.ఐ.జి. శ్రీ ఇంద్రజిత్ నాగ్యా ప్రశ్నించారు.

నక్సలైట్లు ప్రభుత్వంపై పోరాడాలి కానీ పోలీసులతోకాదని ఆయన శ్రీ యాకుబ్‌అలీ అంత్యక్రియల అనంతరం విలేఖరులతో అన్నారు. నక్సలైట్లు సమీచిత ప్రకటనలు చేస్తే బాగుంటుందని, చట్టబద్ధమైన పాలన దేశంలో అవసరమని ఆయన అన్నారు.

ఈ నెల 5వ తేదీన నర్మెట్టలో పోలీసులే ముందుగా కాల్పులు జరిపారనే నక్సలైట్ల వాదన సత్యదూరమని ఎన్.పి. శ్రీ కోటేశ్వరరావు అన్నారు. రాడికల్ నాయకుడు చంద్రమౌళిని 24 గంటల్లో కోర్టులో హాజరుపరచామని, బెయిలుపై ఆయన విడుదలయ్యారని శ్రీ రావు అన్నారు. రాడికల్ నాయకుడైనంత మాత్రాన అరెస్ట్ చేయకూడదంటే ఎలాగని ఆయన ప్రశ్నించారు.

చంద్రమౌళి వద్ద ప్రజల సమక్షంలో గ్రనేడ్ స్వాధీనం చేసుకున్నామని, పేలుడు పదార్థాలను దగ్గర వుంచుకోవడం నేరం కాదా అని ఆయన ప్రశ్నించారు. ప్రజల గుంపు మధ్య నుండి నక్సలైట్లు కాల్పులు జరపడం అక్కడ వున్న వారికందరికీ తెలుసునని ఆయన చెప్పారు. అమాయక ప్రజలను రెచ్చగొట్టి దాడులు చేయడం అనుచితమని శ్రీ కోటేశ్వరరావు విమర్శించారు.

ఆలీఘర్‌లోసైన్యం

లక్నో, డిసెంబర్ 8: ఆలీఘర్ నగరంలో మతపరమైన హింసాకాండలో మరో ఆరుగురు మరణించడంతో శుక్రవారంనుంచి మరణించిన వారిసంఖ్య 15కు పెరిగింది. ఈ హింసాకాండను అరికట్టడానికి జిల్లా యంత్రాంగానికి సహాయకారిగా సైన్యాన్ని రప్పించారు.

నగరంలోని 5 పోలీస్‌స్టేషన్ల పరిధిలో నిరవధిక కర్ఫ్యూ కొనసాగుతోందని, పరిస్థితిని అదుపులోనికి తీసుకురావడానికి శాయశక్తులా కృషి చేస్తున్నామని అధికారప్రతినిధి ఒకరు తెలిపారు.

ఆలీఘర్ రైల్వేస్టేషన్ సమీపంలోని ఒక ఓవర్‌బ్రిడ్జిపైన ఢిల్లీ వెళ్లవలసిన గోమతీ ఎక్స్‌ప్రెస్‌ను దుండగులు విలిపివేసి ఒక రైల్వే అధికారితోసహా నలుగురిని బయటకు లాగి చంపేసారని ఆయన తెలిపారు. ఈ సంఘటన శనివారం మధ్యాహ్నం జరిగింది. ఈ దాడిలో మరణించిన రైల్వే అధికారి కాన్పూర్ అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్ శ్రీ ఆర్.శ్రీవాస్తవ అని ఆ ప్రతినిధి వెల్లడించారు. నగరంలో అల్లర్లు జరిగిన ఇతరప్రాంతాల్లో మరో ఇద్దరు మరణించారు. మామూభాంజా మొహల్లా ప్రాంతంలో దుండగులు రాళ్లు విసరడం, కాల్పుల సంఘటనలు కొనసాగుతున్నాయని వార్తలందాయి.

పంజాబ్‌పై చర్చలు

న్యూఢిల్లీ, డిశంబర్ 8: పంజాబ్ సమస్య పరిష్కారానికి వివిధ పార్టీల నాయకులతో ప్రధాని శ్రీ చంద్రశేఖర్ శనివారం కూడా చర్చలు జరిపారు.

భారతీయజనతాపార్టీ పంజాబ్ శాఖ అధ్యక్షులు శ్రీ ఎం.ఎన్.మిట్టల్, పంజాబ్ జనతాదళ్(ఎస్) అధ్యక్షులు శ్రీ విక్రంజిత్‌సింగ్, బహుజనసమాజ్ పార్టీకి చెందిన శ్రీ హరిజన్‌సింగ్(పిల్లూర్ నియోజకవర్గం లోక్‌సభ సభ్యుడు) అకాలీదళ్(బాదల్)కు చెందిన అనితార్‌సింగ్‌తో ప్రధాని శ్రీ చంద్రశేఖర్ చర్చలు జరిపారు.

భారతరాజ్యాంగం మీద విశ్వాసంవుండి ఉద్యమంలో పాల్గొంటున్న వారితో బహిరంగచర్చలు జరపాలనీ, అలాగే వీలైనంత త్వరలో పంజాబ్ అసెంబ్లీకి ఎన్నికలు జరిపించాలనీ బహుజనసమాజ్ ప్రతినిధి శ్రీ లాఖ ప్రధాని శ్రీ చంద్రశేఖర్‌కు సూచించారు.

ఒకసారి చర్చలు జరిపితే ఒక అవగాహనకు వచ్చే అవకాశం వుందనీ, 1985లో మాదిరి ఎన్నికలు జరిపించవచ్చనీ ఆయన తెలిపార

విశ్వదర్శనం

న్యాయస్థానంలో దుమారాన్ని రేపిన కంచరగాడిద

ఒక్కింత భయంతో, ఒక్కింత వైరాగ్యంతో అడుగు ముందుకేసి మళ్లీ జంకుతో వెనకడుగేసే ప్రతుకుజీవుడా అంటూ గబ్బాలున దూకుతున్న ఈ కంచరగాడిదపై అమెరికా కోర్టులో పోరా పోరీ వాగ్యుద్ధం జరుగుతోంది. ఈ కంచరగాడిదకి ఆటవిక పద్ధతుల్లో శిక్షణ గుల ఎత్తు నుంచి ఆరు అడుగుల లోతుగల స్విమ్మింగ్‌పూల్‌లోకి దూకే ఈ కంచరగాడిదలకు బాగా దెబ్బలు తగులుతాయని డాక్టర్ లారీబ్రిట్ అలాబామా కోర్టులో తెలిపారు. ఈ కంచరగాడిద యజమానికి లాభసాటిగావున్న ఈ ప్రదర్శన అమానుష్యంగా వుందని, ఈ కంచరగాడిదలకు ఎంతో హాని కలిగిస్తోందని అలాబామా కోర్టులో కొందరు వ్యక్తులు దావా వేశారు. కంచరగాడిదలకు నీళ్లన్నా, పైనుంచి దూకడమన్నా యిష్టముండదని, వాటిని గొడ్లను బాదినట్లు బాది నీళ్లలోకి నెడితేనే అవి నీళ్లలోకి దూకడం నేర్చుకుని వుంటాయని డాక్టర్ లారీ బ్రిట్ అన్నారు.

అలాంటిదేమీ లేదని, కంచరగాడిదల యజమాని టిమ్ రివర్స్ తెలిపారు. ఈ గాడిదలకు నీళ్లు యిష్టమనే సంగతి తెలిసే తాను వాటిని బుజ్జగించి ఈత నేర్పించానని, ఆ తర్వాత క్రమంగా పైనుంచి దూకడం నేర్పించానని తెలిపారు అలాబామా స్టేట్ ఫెయిర్‌లో కంచరగాడిదల దూకే విన్యాసాల ప్రదర్శనకోసం టిమ్ రివర్స్ పదకొండు రోజులకు 12,500 డాలర్లు వసూలుచేశాడు.

రివర్స్ ఈ పాశవిక ప్రదర్శనను ఆపెయ్యాలని కొన్ని సంస్థలు కోరుతున్నాయి. కొంతమంది వ్యక్తులు కత్తులు నూరుతున్నారు. టిమ్ రివర్స్‌ను అరెస్టుచేసి విచారణ జరుగుతున్నప్పటికి కంచరగాడిదలు నీళ్లలోకి దూకుతూనే వున్నాయి. ఈ గాడిదల భవిష్యత్తు అలాబామా న్యాయమూర్తిగారి తీర్పుపై ఆధారపడివుంది.

యిచ్చి ఎంతో ఎత్తుమీద నుంచి స్విమ్మింగ్‌పూల్‌లోకి దూకడం నేర్పించారని ఒక పశువైద్యుడు వాదించగా కంచరగాడిద ఎంతో ఆనందంగా, సునాయాసంగా పూల్‌లోకి దూకుతోందని మరో పశువైద్యురాలు వాదించారు.

దాదాపు 20 నుంచి 30 అడు

బాధిత గిరిజనులకు మంత్రివరాలు

బొబ్బిలి, డిశంబరు 7: (నవవార్త): విజయనగరం జిల్లాలో ఇటీవల రైతులకు- గిరిజనులకు మధ్య జరిగిన కొట్లాటలో 5గురు గిరిజనులు హత్యగావించబడిన విషయం పాఠకులకు తెలిసిందే. రాష్ట్ర రెవిన్యూ శాఖా మంత్రి శ్రీ పెద్దింటి జగన్మోహనరావు ఆయా ప్రాంతాలలో పర్యటించి బాధిత గిరిజనులను పరామర్శించారు.

కిచ్చాడు, పెద్దవలస, కప్పగడ్డ బవలస మొదలగు గ్రామాలలో పర్యటించి హత్య గావించబడ్డ గిరిజన మహిళలు గార్లె అప్పమ్మ, ఎడ్ల గంగమ్మ, మిసాల గౌరమ్మ, గరుగుబిల్లి పాపమ్మ, దొర దొమ్మమ్మలకు ఒక్కొక్కరికి 10 వేల రూపాయలు చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించారు.

పార్వతీపురం ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్ళి గొడవల్లో గాయపడి చికిత్స పొందుతున్న 32 మంది గిరిజనులను పరామర్శించి 17 వేల 500 రూపాయలు ఎక్స్‌గ్రేషియాగా అందచేశారు.

కిచ్చాడు గ్రామంలో గిరిజనులనుద్దేశించి మంత్రి మాట్లాడుతూ ఇచ్చట ఉన్న భూములు ప్రభుత్వ, దేవాదాయ భూములను అధికారులచే సర్వే చేయించి పంపిణీ చేస్తామని అన్నారు.

కప్ప గడ్డ వలసలో, పెద్దవలస గ్రామాలలో గిరిజన కుటుంబాలకు పక్కా గృహాలను నిర్మించి ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

కుమారుని పొగొట్టుకున్న దొనా సోమమ్మ అనే మహిళకు బంజరుభూమి 56 సెంట్లను ఆమెకు ఇప్పించారు.

ఈ వివాదంలో హత్యకు గురైన వారి పిల్లలను చదివించి, వసతి గృహాలలో ప్రవేశం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

ఇక ముందు రైతులతో ఏ విధమైన ఘర్షణలకు-కొట్లాటలకు దిగవద్దని గిరిజనులకు మంత్రి చెబుతూ మీరు ఏ సమస్యలున్నా అధికారులకు చెప్పి పరిష్కారాన్ని కోరాలని చెప్పారు.

గరుగు బిల్లి మండలంలోని రావి వలస గ్రామాన్ని మంత్రి జగన్మోహనరావు సందర్శించి 12 మంది పాడిజన కుటుంబాలవారికి 39 వేల రూపాయలు అందచేశారు.

రిక్షాలు, గుడిసెల్లు నష్టపోయిన వారికి చెక్కులు అందించారు. అనంతరం మంత్రి గ్రామ రైతులను కలిసి వారితో సంప్రతించి సామరస్యంగా సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

ఈ దుర్ఘటన వివరాలు పరిశీలించటానికి మంత్రి శ్రీ పెద్దింటి జగన్‌మోహనరావు వెంట కలెక్టరు శ్రీ ఆనంద్, ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు ఆఫీసరు శ్రీ కె. మహేష్ లింగం, ఎస్.పి. శ్రీ ప్రభాకరరెడ్డి, ఆర్.డి.ఓ. శ్రీ జి.టి. మోహనరావు, డి.ఎస్.పి. శ్రీకృష్ణారావు రెవిన్యూ అధికారులు పలువురు మంత్రివెంట పర్యటించి పరిస్థితి సమీక్షించారు.

సబ్సిడీ బియ్యం అక్రమంగా అమ్ముతున్న అధికారి!

రేగిడి, డిశంబరు 7: (నవవార్త): వంగర మండల పౌర సరఫరాల డిప్యూటీ తహసిల్దార్ నెలకు పదిహేను బస్తాల బియ్యాన్ని అక్రమంగా అమ్ముకుంటున్నారని మండలాధ్యక్షులు శ్రీ గొంజేల సత్తెయ్య, వంగర సర్పంచ్ శ్రీ బి. వాసుదేవరావు నాయుడు చేసిన ఫిర్యాదుమేరకు ఇటీవల జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీ కె. రామారావు పౌరసరఫరాల గోదామును తనిఖీ చేసినట్లు తెలియవచ్చింది. కాని, ఇంతవరకూ పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దారుపై ఎటువంటి 'చర్య' తీసుకోకపోవడం పట్ల వారిద్దరూ నిరసన వ్యక్తం చేశారు.

నడుకులు, ఏర్లు మధ్యలో ఉన్న కారణంగా వంగర మండలాన్ని జిల్లా ఉన్నతాధికార్లు సందర్శించలేదన్న ధీమాతో మండలంలో సి.యస్.డి.టి. అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు.

డీలర్లకు పంపిణీచేస్తున్న సబ్సిడీ బియ్యం బస్తాల్లో పదేసి కిలోలను సంగ్రహించి, ఒకేసారి పౌరసరఫరాల అధికారి మద్దువలస మిల్లు యజమానికి అమ్మినట్లు, మండలంలోని మద్దువలస బియ్యం గోదాములోని పదకొండు బస్తాల సబ్సిడీ బియ్యాన్ని, పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దారు అక్రమంగా అమ్మినట్లు శ్రీ గొండేల సత్తెయ్య, శ్రీ బొత్సా వాసుదేవరావు నాయుడు ఫిర్యాదు చేసినట్లు మండల రెవెన్యూ అధికారి శ్రీ ఆర్.ఎల్.ఎస్. పాత్రో అన్నారు.

మండల పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దారుపై విచారణ జరిపి, దోషులపై కఠిన చర్యలు తీసుకొంటామని యం.ఆర్.ఓ. శ్రీ పాత్రో అన్నారు.

కఠిన చర్యలు

తూనికలు, కొలతలు పరికరాలకు 'సీళ్లు' వేయించుకోని దుకాణదార్లుపై 'కఠిన' చర్యలు తీసుకొంటామని, ఈ కార్యక్రమంకోసం జిల్లాను ఎ.బి.సి.డి. గ్రూపులుగా విభజించినట్లు ఆ శాఖ ఇన్‌స్పెక్టరు శ్రీ మాణిక్యాలరావు తెలిపారు.

ఏలూరులో ఎస్.ఎఫ్.ఐ. రాష్ట్రస్థాయి మహాసభలు

ఏలూరు, డిశంబరు 7: భారత విద్యార్థి ఫెడరేషన్ 9వ రాష్ట్ర మహాసభలు ఇక్కడ ఈనెల 14 నుండి 17వ తేదీవరకు వైభవంగా జరుగుతున్న సందర్భంగా, దేశనేత సుభాష్‌చంద్రబోస్ సహచరురాలు కెప్టెన్ లక్ష్మీ సైగల్, 'హిందూ' పత్రిక అసోసియేట్ ఎడిటర్ ఎస్. రామ్, పశ్చిమ బెంగాల్ విద్యాశాఖమంత్రి శ్రీ కాంతి బిశ్వాస్, ఎస్.ఎఫ్.ఐ. అఖిలభారత అధ్యక్షులు శ్రీ విజయరాఘవన్ ప్రభృతులు విచ్చేస్తున్నట్లు ఆహ్వానసంఘం కార్యదర్శి శ్రీ కె. కుమార్ తెలిపారు.

మహాసభల కార్యక్రమాల వివరాలు ఇవీ:

14వ తేదీన జిల్లా కలెక్టరు ఆఫీసు ఎదుట ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో సాయంత్రం 5 గంటలకు విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనను ఆంధ్ర యూనివర్శిటీ వైస్ ఛాన్స్‌లరు ప్రొఫెసరు కె.వి. రమణ ప్రారంభిస్తున్నారు. ఈ ప్రదర్శన 16 వరకు వుంటుంది.

అనంతరం జరుగుతున్న సాంస్కృతిక సభకు జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ శ్రీ యర్రా నారాయణస్వామి అధ్యక్షత వహిస్తారు.

ప్రముఖ కార్టూనిస్టు శ్రీ మోహన్ ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారు. సభానంతరం సాంస్కృతిక కార్యక్రమాలు వుంటాయి.

ప్రదర్శన మెడికల్ విద్యార్థులచే ఉచిత ఆరోగ్య పరీక్షా కేంద్రం నిర్వహిస్తారు.

14వ తేదీ మధ్యాహ్నం విద్యార్థి ప్రదర్శన జరుగుతుంది. 15వ తేదీ, నాయంత్రం జరిగే బహిరంగ సభలో ఏలూరు ప్రముఖులు పాల్గొంటారు. 16వ తేదీ సాయంత్రం వర్.సి.ఆర్. రెడ్డి కాలేజీ ఆడిటోరియంలో దేశ సమగ్రత-మత సామరస్యం అను అంశంపై సదస్సు జరుగుతుంది. హిందూ ఎడిటర్ రామ్ ప్రధాన వక్తగా పాల్గొంటున్నారు. అఖిల భారత ఎస్.ఎఫ్.ఐ. కార్యదర్శి శ్రీ సీతోత్పల్ బోస్ కూడా పాల్గొంటున్నారు.

తిరుమల-తిరుపతి దేవస్థానం కళ్యాణమండపంలో 15, 16, 17 తేదీలలో ప్రతి రోజు ఉదయం వివిధ అంశాలపై విద్యార్థుల సదస్సులు నిర్వహిస్తున్నారు.

ఉచిత వైద్య శిబిరాలు

ఏలూరు లోటరీ క్లబ్‌వారి ఆధ్వర్యంలో రేపటి 8వ తేదీన స్థానిక శీతారామ భర్తీయం మర్చంట్స్ చాంబర్ వారి కళ్యాణ మండపంలో ఉచిత చక్కెర వ్యాధి పరీక్షా శిబిరం నిర్వహించబడుతుంది. తిరుపతి డయోబెటిక్స్ పరిశోధన సంస్థ వైద్య అధికారి డాక్టరు వేముల రమణ బృందం రోగులను పరీక్షిస్తారు.

భీమడోలు

8వ తేదీన భీమడోలు గ్రామంలో లోటరీ ఆధ్వర్యంలోనే ఉచిత నేత్ర పరీక్షా శిబిరం నిర్వహిస్తారు. డాక్టరు పద్మనాభం పరీక్షలు చేస్తారు.

లోటరియన్ సదాశివరావు నిర్వహిస్తున్నారు. రోగులు అందరూ ఈ సదవకాశం వినియోగించుకోవలసిందిగా లోటరీ అధ్యక్షులు శ్రీ సి.హెచ్. లక్ష్మణరావు, కార్యదర్శి పి. పూర్ణానందం విజ్ఞప్తి చేశారు. (వి)

అనంతపురం జిల్లాలో అసంతృప్తి జ్వాలలు!!

ప్రస్తుతం రాష్ట్ర కాంగ్రెస్‌లో నెలకొని వున్న అసంతృప్తి జ్వాలలు అనంతరపురం జిల్లాకు కూడా వ్యాపించాయి. వర్గాపోరాటాలు, గ్రూపు, కుల రాజకీయాలు ఇక్కడ చోటు చేసుకున్నాయి. గత ఎన్నికలలో కాంగ్రెస్ వాదులు ఏకమై 14 అసెంబ్లీ నియోజకవర్గాలలో 12 స్థానాలను, రెండు పార్లమెంటు స్థానాలను గెలుచుకొన్నారు.

ఈ అసంతృప్తి జ్వాలలు మంత్రివర్గం ఏర్పడిన నాటి నుండి మొదలు అయ్యాయి. సీనియర్ కాంగ్రెస్‌వాది, మాజీ మంత్రి శ్రీ జి. అగిశం వీరప్ప (నల్లమాడ శాసనసభ్యులు), కళ్యాణ దుర్గం శాసనసభ్యురాలు, మాజీ మంత్రిణ్ణి అయిన శ్రీమతి లక్ష్మీదేవమ్మలకు మంత్రివదవులు రాలేదని కాంగ్రెస్‌వాదులలో, సీనియర్ కాంగ్రెస్ నాయకులలో ఈ అసంతృప్తి మొదలయినది.

అసంతృప్తి వాదులకు నాయకత్వం వహిస్తున్న డాక్టర్ రాజశేఖర్ రెడ్డికి నల్లమాడ, కళ్యాణదుర్గం శాసనసభ్యులతో బాటు మరో 4గురు కూడా మద్దతు పలికారు. జిల్లాలో నెలకొనివున్న అసంతృప్తిని అంచనా వేయడానికి ఆదివైతన్య యాత్ర పేరిట నవంబరు 28న పి.సి.సి. అధ్యక్షులు శ్రీ వి. హనుమంతరావు అనంతపురం విచ్చేసిన సందర్భంగా వర్గ రాజకీయాలు బయటపడ్డాయి. ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితులైన మంత్రి శ్రీ జె.సి. దివాకరరెడ్డి మొదట పి.సి.సి. అధ్యక్షులకు అఖండ స్వాగతం పలికారు. అసంతృప్తి వర్గానికి చెందిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ వి. ప్రభాకరచౌదరి గతంలో ఎన్నడూ, ఎవరికీ లేనంత రీతిలో హనుమంతరావుకు సన్మానం చేశారు. దారిపొడవునా పూలతో అలంకరించి, హనుమంతరావుకు సాంస్కృతిక కార్యకలాపాలతో ఘనస్వాగతం పలికారు.

పి.సి.సి. నేత కార్యకర్తలును ఉద్దేశించి ప్రసంగిస్తున్నపుడు ప్రభాకర చౌదరిని కూడా మాట్లాడవలెనని కార్యకర్తలు పట్టు పట్టారు, గోల చేశారు. పి.సి.సి. నేత అల్లరులకు లెక్క చేయక తన సహజ ధోరణిలో సమావేశాన్ని ప్రారంభించారు. మండలాల రద్దు, రెడ్డి, కరణాల వుపరుద్దరణ లాంటి విషయాలపై ప్రజా అభిప్రాయాలు సేకరించడానికి వచ్చినట్లు ప్రకటించుకొన్నా, నిజానికి జిల్లాలో అసంతృప్తి వాదులు ఎంతమంది ఉన్నారో అంచనా వేయడానికే హనుంతరావు వచ్చినట్లు కొందరు కాంగ్రెస్ నాయకులు అన్నారు. ప్రజా సమస్యలు ప్రక్కకు నెట్టి మంత్రులపై కొందరు కాంగ్రెస్‌వాదులు లిఖిత పూర్వక ఫిర్యాదులు కూడా చేశారు.

మంత్రులు శ్రీ జె.సి. దివాకరరెడ్డి, శ్రీమతి శమంతకమణి, పార్లమెంటు సభ్యులు శ్రీ అనంత వెంకటరెడ్డి, శ్రీ గంగాధర, శాసనసభ్యులు శ్రీయుతులు నారాయణ రెడ్డి, గోపినాథ్, అగిశం వీరప్ప, మహమ్మద్ షాకీరు, వేణుగోపాలరెడ్డి, రఘువీరారెడ్డి, జగదీష్, రవీంద్రరెడ్డి, చెన్నారెడ్డి, శ్రీమతి లక్ష్మీదేవమ్మలతో బాటు మండల ప్రజాపరిషత్ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్స్ కదిరి-శ్రీ మొజఫర్ ఆలి, తాడిపత్రి శ్రీ జె.సి. ప్రభాకర రెడ్డి, అనంతపురం- శ్రీ నారాయణరెడ్డిలతోబాటు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కొమ్ము రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు. పి.సి. సి. నేత విడివిడిగా ముఖ్యులతో చర్చలు జరిపారు. అనంతపురం డి.సి.సి. అధ్యక్షునిగా నియామకం చేసే వ్యక్తికోసం ఇక్కడికి వచ్చినట్లు శ్రీ హనుమంతరావు కాంగ్రెస్ ముఖ్యులతో తెలవుగా శ్రీ ప్రభాకరచౌదరి పేరును డి.సి.సి.కి అనేక మంది ప్రతిపాదించారు. మరో వర్గం వారు శ్రీ ఐ. ఓబయ్య పేరును ప్రతిపాదించినట్లు కాంగ్రెస్ వారు తెలియజేశారు.

పి.సి.సి. నేతగా మొదటిసారి అనంతపురం విచ్చేసిన హనుమంతరావుకు ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేయడం తప్ప జిల్లా అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలు, పార్టీ పటిష్టతకు తీసుకోవలసిన అంశాలును ప్రస్తావించకపోవడం గమనించవలసిన విషయం.

అనంతపురం జిల్లా గత ఐదు, ఆరు సంవత్సరాలుగా కరువు వాత పడుచున్నా కూడా నాయకులు తమ పదవులు, వ్యక్తిగత పలుకుబడులను చూసుకొంటున్నారు తప్ప జిల్లా అభివృద్ధి గురించి పట్టించుకోవడం లేదనే విమర్శలు పి.సి.సి.నేత విచ్చేసిన సందర్భంగా వినపడ్డాయి. అన్ని రకాలుగా అనంతపురం జిల్లాలో అసంతృప్తి ప్రక్కనే ఉన్న మొగ్గుచున్నట్లు కనిపిస్తోంది. అసంతృప్తికి నాయకత్వం వహిస్తున్న వారు ముఖ్యమంత్రిని మార్చాలనే తలంపుతో వున్నారు.

ఏ. జయచంద్ర.

సినిమా

రాజేంద్రుడి "ఎర్రమందారం"

'నవయుగం' చిత్రంలో రాజేంద్రుడిలో నవనటుడు కన్పించిన విషయం అందరికీ తెల్సిందే. నట 'రాజేంద్రుడ్ని' నటుడుగా మరింత పెంచే ఒక మంచి చిత్రం "ఎర్రమందారం". ఈ తరం అందించే రేపటి చిత్రం 'ఎర్రమందారం' కాగా ఈ చిత్రం ఈమధ్యనే రీరికార్డింగ్ కూడా పూర్తి చేసుకుంది.

జనవరిలో తెలుగు ప్రేక్షకులకు కనువిందు చేయనుంది చిత్రం.

శమింతీసిన అన్నిటి కన్నా బాగా వచ్చింది సినిమా అని నిర్మాత పోకూరి డకున్నది వెంకటేశ్వరరావు గర్వంగా చెప్పుకున్నది చిత్రం.

"ఈ చిత్రంలో హీరో పాత్రలో ఇమిడిపోయారు రాజేంద్రప్రసాద్. ఈచిత్రంలో ఆయన కన్పించలేదు. పాత్ర కన్పించింది" అన్నారు చిత్ర రచయిత ఎం.వి.ఎస్. హరనాథరావు.

జనవరిలో విడుదలయ్యే ఈ చిత్ర విశేషాలు అందించేందుకు మొన్న 29వ తేదీ ఉదయం ఈతరం కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయబడింది.

"ఇది చిన్న సినిమా అన్పించినా నిర్మాతకు భారీ సినిమా. కథాపరంగా చక్కటి తెరరూపాన్ని ఇచ్చేందుకు నిర్మాత ఎంతో శ్రమించారు. ఆ శ్రమలో ఎంతో ఖర్చుంది. ఈ తరం సంస్థలో ఇదే తొలి భారీ సినిమా" అని కూడా రచయిత అన్నారు. రచయిత ఇచ్చిన వివరణ విన్నాక ఈ చిత్రానికి జాతీయ అవార్డు వచ్చినా ఆశ్చర్యంలేదన్పించింది.

మంచి అభిరుచి గల నిర్మాత ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నాను అన్నారు దర్శకులు ముత్యాల సుబ్బయ్య

రాజేంద్రుడి సరసన యువున నాయికగా నటించిన ఈ చిత్రంలో దేవరాజ్, పి.ఎల్. నర్సా, ఎస్. ఆర్. రాజు, జయలలిత, శైలజ, ఏమూరి మరియు కీ. శే. ఎం. వి. కోటేశ్వరరావు మిగిలిన పాత్రలు నటించారు.

ఎం.వి.ఎస్., జాలాది, అద్భుతదీపక్, సీతారామశాస్త్రి, చక్రవర్తి, ఎస్. రామారావు, గౌతంరాజు, రాజు, శివసుబ్రహ్మణ్యం, ప్రమీల, బెజవాడ కోటేశ్వరరావు, సిహెచ్. కోటేశ్వరరావు, ఎం.శివప్రసాద్, భీమినేని శ్రీనివాసరావు, కోడె రమేష్‌బాబు, ఎస్. జగన్ ఈ చిత్ర సాంకేతిక వర్గం.

నిర్మాత : పోకూరి వెంకటేశ్వరరావు, సమర్పణ : పోకూరి బాబూరావు, దర్శకత్వం : ముత్యాల సుబ్బయ్య.

-కె. ఉమామహేశ్వరరావు

విశాల భారతం

పాటిల్ నియామకం దేవీకి ఎదురుదెబ్బ

జనతాదళ్ (సోషలిస్టు) పార్టీ మహారాష్ట్ర శాఖ అధ్యక్షునిగా శ్రీ అనిల్ గోటే బదులు శ్రీ పి.కె. అన్నా పాటిల్‌ను నియమించడం ఉపప్రధాని, దళ్ అధ్యక్షుడు శ్రీ దేవీలాల్‌కు గట్టిదెబ్బగా భావిస్తున్నారు. ఆ పదవికి శ్రీ అనిల్ గోటేను నియమిస్తున్నట్లు శ్రీ దేవీలాల్ అప్పటికే ప్రకటించి వున్నారు. గోటే నియామకం రాష్ట్ర దళ్ (ఎస్) పార్టీలో సంక్షోభాన్ని సృష్టించింది. అయితే పార్టీ నాయకుడు కనయ్యాలాల్ గిద్వానీ శ్రీ దేవీలాల్‌కు నచ్చజెప్పి ఆయన నిర్ణయాన్ని మార్చుకునేటట్లు చేశారు. గోటే నియామకం విషయంలో శ్రీ దేవీలాల్ రాజీపడే వరకు రాష్ట్ర దళ్ (ఎస్)లో సంక్షోభం రాజుకుంటూనే వుంది. తన ప్రభుత్వానికి అసెంబ్లీలో మద్దతు తెలపడానికి కొత్త పార్టీ ఏర్పాటు కావాలని కోరుకుంటున్నా ముఖ్యమంత్రి శ్రీ శరద్‌పవార్ కూడా పి.కె.పాటిల్ నియామకానికి ప్రధాన పాత్ర వహించారు.

గోటే నియామకాన్ని ప్రధానంగా షెట్‌కారీ సంఘటన నాయకుడు శరద్ జోషీ వ్యతిరేకించాడు. అనిల్ గోటే గతంలో సంఘటన నుంచి విడిపోయి అవిభక్త జనతాదళ్‌లో చేరారు. ఆయన అప్పటి నుంచి శ్రీ దేవీలాల్ అనుచరునిగా కొనసాగుతూ వచ్చారు. షెట్‌కారీ సంఘటన ఎన్నికల్లో జనతాదళ్‌తో చేతులు కలిపినప్పటికి జోషీకి గోటే మీద ఆగ్రహం తగ్గలేదు. గోటే నియామకం వల్ల ఏడుగురు షెట్‌కారీ సంఘటన శాసనసభ్యుల మద్దతు కోల్పోతామనే భయంతో దళ్ (ఎస్) నాయకులు ఆ నియామకాన్ని విరమించుకున్నారు.

అయితే గోటేని సంతృప్తిపర్చడానికి ఆయనను రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఆయనకు అధ్యక్షునితో సమానమైన అధికారాలు ఇచ్చారు.

గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన పి.కె. పాటిల్ జనతాదళ్ పార్టీ కురువృద్ధుడు మృణాల్ గోరే నాయకత్వాన్ని ధిక్కరించిన వారిలో ఆయన ప్రప్రథముడు. పాటిల్ నియామకం శరద్ పవార్‌కు కూడా శుభసూచికమే. జనతాదళ్ (ఎస్) పార్టీ ఆయన ప్రభుత్వానికి అసెంబ్లీలో మద్దతు తెలపడానికి ఇంకా ఆటంకాలేమీ లేవు.

మతకల్లోలం బి.జె.పి. ధ్యేయంకాదు

యలమంచిలి, డిశంబరు 7 (నవవార్త): రామజన్మభూమి పేరుతో వివాదస్పద సంఘటనలకు బి.జె.పి. పెద్ద పీఠం వేస్తుందని మత తత్వాలను రెచ్చగొట్టి ఎన్నికల్లో పార్టీ నిలదొక్కేందుకు కృషి చేస్తుందన్న వాదన సరైనదికాదని, మతాన్ని రాజకీయాలను వేర్వేరుగా ఉంచాలనే బి.జె.పి. అభిప్రాయపడుతుందని రాష్ట్ర బి.జె.పి. కార్యదర్శి శ్రీ పి.వి. చలపతిరావు అన్నారు.

ఇటీవల విశాఖ జిల్లా యలమంచిలి నియోజకవర్గంలోని ఏటికొప్పాక గ్రామంలో ఆయన ప్రసంగించారు.

మిగిలిన అన్ని పార్టీల్లో మైనారిటీల సంతుష్టికోసం తమ శక్తియుక్తులను తాకట్టుపెట్టే మార్గం చోటు చేసుకుంటున్న సమయంలో హిందువుల కోసం ఒక్క భారతీయ జనతాపార్టీ మాత్రమే పోరాడుతుందని ఆయన అన్నారు.

రాముడు వేషం వేసి, ఆరాధ్య దైవమని చెప్పకొనే ఎన్.టి.ఆర్. కృష్ణుడు వేషం వేసి విజయశాంతి పూరించే పోష్టర్లతో ప్రజలను వక్రమార్గాన్ని నడిపించారని, కాషాయబట్టలతో, కుచ్చుటోపీలతో, ముస్లిం గెటప్‌లో పాంగులు చేసే ఎన్.టి.ఆర్. రామజన్మభూమి విషయంలో కప్పదాటు ప్రసంగాలు చిద్దారంగా ఉన్నాయని చమత్కరించారు.

వి.పి. సింగ్‌ను అడ్డం పెట్టుకొని తెరవెనుక చక్రం తిప్పదామనుకున్న కమ్యూనిస్టుల ఆశలు పేక మేడల్లా కూలిపోయాయని అన్నారు.

దేశంలోని అనేక పార్టీలు ఎవరికి వారే తమను సెక్యులర్ పార్టీలుగాను, ప్రగతివాదులుగా పొగడుతూ బి.జె.పి.ని మతతత్వ పార్టీగా తిరోగమన వాదుల పార్టీగా ప్రచారం చేయడం విచారకరమన్నారు.

స్వాతంత్ర్యానికి 11 సంవత్సరాలకు పూర్వమే 1936లో ముస్లింలు అయోధ్యలోని మసీదును వదిలేశారని చెప్పారు.

సభకు కొప్పాక మాజీ సర్పంచ్ ఎర్రంశెట్టి వెంకటరమణ అధ్యక్షత వహించారు.

యలమంచిలి బి.జె.పి. కార్యకర్త బర్నికల సాంబమూర్తి, విశ్వహిందూపరిషత్, బి.జె.పి. సేవలను కొనియాడారు. కొప్పాక సహకార బ్యాంకు మాజీ ప్రెసిడెంట్ కరణం రాంబాబు స్వాగతం పలుకగా, కొప్పాక బి.జె.పి. మెంబర్ అన్నం స్వరాజ్యరావు వందన సమర్పణ చేశారు.

విశాఖ జిల్లా నక్కపల్లిలో జరిగిన సభలో రాష్ట్ర బి.జె.పి ప్రధాన కార్యదర్శి పి.వి. చలపతిరావుతోపాటు, యువ మోర్చా నాయకులు డా. భగవంతరావు బి.జె.పి.కి చెందిన జిల్లా ప్రసిడెంట్ జి. శ్రీహరిరాజు. నక్కపల్లి మండల ఉపాధ్యక్షులు అబ్బిరెడ్డి అప్పారావు, మండల బి.జె.పి. అధ్యక్షులు గందం మునిరాజు, జిల్లా బి.జె.పి. మెంబర్ అడ్డూరి లక్ష్మణరావు, యలమంచిలి బి.జె.పి. నాయకులు జబర్నికల సాంబమూర్తి పాల్గొన్నారు.

యలమంచిలిలో ఋణమేళా

జిల్లాలో యలమంచిలి, రాంబిల్లి, అచ్యుతాపురం మండలంలకు చెందిన గ్రామీణ ప్రజలు చైతన్యవంతులుగా మెలిగేందుకు, స్వయం ఉపాధితో బ్రతుకు తెరువు తీర్చిదిద్దేందుకు డి.ఆర్.డి.ఎ. ఋణాలు మంజూరి జరుగుతుందని, వాటిని సద్వినియోగపరచుకోవాల్సిందిగా అనకాపల్లి పార్లమెంటు సభ్యులు కొణతాల రామకృష్ణ విజ్ఞప్తి చేశారు.

విశాఖ జిల్లా యలమంచిలి మండల ప్రజాపరిషత్‌లో జరిగిన ఋణమేళా సభలో ఆయన అధ్యక్షునిగా ప్రసంగించారు.

ముఖ్య అతిథిగా ఎం.ఎల్.ఎ. శ్రీ పప్పల చలపతిరావు సభలో పాల్గొన్నారు.

ఋణాల పంపిణీ

విశాఖ జిల్లా నక్కపల్లి, రాయవరం మండలాల్లో 700 లబ్దిదారులకు డి.ఆర్.డి.ఎ. ఋణాలు మంజూరయ్యాయని నక్కపల్లి మండలం ఎం.డి.ఓ., వి. శ్రీరామమూర్తి ఎస్. రాయవరం మండలం ఎం.డి.ఓ. పి. రామచంద్రరావు తెలిపారు.

ఈ ఋణాల పంపిణీ నక్కపల్లి మండల ప్రజాపరిషత్ ఎం.ఎల్.ఎ. శ్రీ కాకర నూకరాజు ఆధ్వర్యంలో ఇటీవల జరిగింది.

నక్కపల్లి మండలంలో 368 మంది లబ్దిదారులకు 16 లక్షల 59 వేల, 150 రూపాయిలు మంజూరు కాగా, అందులో సబ్సిడీ 6,42,810 రూపాయిలని, ఈ నెల 3వ తేది నాటికి 261 మందికి 3,85,434 రూ.లు యివ్వడం జరిగిందని మిగతా 107 మందికి ఋణాలు యివ్వాల్సి ఉందని ఎం.పి.పి. అధ్యక్షులు దేవర సత్యనారాయణ తెలిపారు.

ఎస్. రాయవరం మండలంలో 332 లబ్దిదారులకు 20,52,000 రూపాయిలు మంజూరు కాగా, 257 మందికి సబ్సిడీ రుణాల క్రింద 4,57,669 రూ.లు యివ్వడం జరిగిందని, మిగిలిన 75 మందికి యివ్వాల్సి ఉందని, అవి ఈ నెలాఖరులోగా పూర్తిచేస్తామని ఆయన అన్నారు.

పాయకరావుపేట మండలంలో 282 లబ్దిదారులకు 19,44,000 రూపాయిలు మంజూరుకాగా, అందులో 222 మందికి 4.25 లక్షలు రూ.లు సబ్సిడీ రుణాలు మంజూరయ్యాయని, మిగిలిన 61 మందికి డిశంబర్‌లోగా యిస్తామని చెప్పారు.

రహదారుల మరమ్మత్తులకు 160కోట్లు

గుంటూరు, డిసెంబరు 7 (నవవార్త): రాష్ట్రంలోని ప్రధాన రహదారులన్నింటికీ ఒక్క ఏడాదిలో రు.160కోట్ల అంచనాలతో మరమ్మత్తులు చేపట్టనున్నట్టు ఆర్ అండ్ బి శాఖ మంత్రి శ్రీ జె. సి. దివాకరరెడ్డి తెలిపారు.

ఫిరంగిపురంలో 4లక్షలతో నిర్మించిన ఎం.ఆర్.ఓ. కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. సభకు కలెక్టర్ శ్రీ రతన్ ప్రకాష్ అధ్యక్షత వహించారు.

మంత్రి శ్రీ రెడ్డి ప్రసంగిస్తూ "గత ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాల సంబరాలతోనే సంతృప్తిచెంది రవాణా రంగాన్ని విస్మరించటంతో రహదారులు అధ్వాన్నంగా తయారయ్యాయన్నారు. గుంటూరు, హైదరాబాద్ పట్టణాల్లోని రోడ్లను సైతం తమ శాఖ త్వరలోనే శాశ్వత ప్రాదిపదికపై మరమ్మత్తులు చేపడుతున్నదన్నారు. ఏడాది ఉత్సవాలకోసం తాము రాలేదని, తమ ప్రభుత్వం చేపట్టిన పనుల అమలుపై ప్రజాభిప్రాయ సేకరణకోసమే తాము జిల్లాల్లో పర్యటిస్తున్నామన్నారు. కార్డుల ఏరివేతపై ప్రజల్లోనుండి వచ్చిన విమర్శలకు సమాధానం చెబుతూ అర్హులైన వారందరికి కార్డులు ఇస్తామన్నారు.

కలెక్టర్ తమప్రసంగంలో20సూత్రాల పథకం తదితర సంక్షేమ కార్యక్రమా

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయుకునికి పరాయణము పరమ ధర్మవిధులెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకులు : 1938-1972

సర్దుబాటులో బాబ్రీ ముచ్చట!

అక్టోబర్ 30కీ, డిసెంబర్ 6కీ ఎంత తేడా!

'అ'నాటి ఉద్రిక్త అయోధ్యకూ 'ఈ'నాటి ప్రశాంత 'నయోధ్య'కు ఎంత అంతరం!

నిప్పులు ఉమ్ముతుందనుకున్న ఆకాశం మన్నీటివాన కురిసినట్టు కరసేవ కార్యక్రమం నత్యాగ్రహమై ఎంతటి అల్లోదాన్ని కలిగించింది!

బాబ్రీమసీదు పునాదులు క్రక్కదిలించడానికి అక్టోబర్ 30న మహోగ్రరూపులై కెరటాలు కెరటాలుగా దండెత్తి వచ్చిన కరసేవకులు డిసెంబర్ 6 నాటికి ప్రశాంత చిత్తులై నిరపాయకరంగా నిష్క్రమించడం ఎంతటి మహత్తర పరిణామం!

తలచుకుంటే అంతా ఒక కలగా, ఊహించని మహాద్భుతంగా రూపిస్తున్నది.

ఇంతటి తేడాకు, ఈ అసాధారణ, అనూహ్య సామరస్య పరిణామానికి కారణం ఏమిటి? ఢిల్లీలో అధికారం చేతులు మారడమేనా?

విశ్వనాథప్రతాప్‌సింగ్ నైదొలగి చంద్రశేఖర్ వస్తినాధీకరుడుకావడమేనా? అంతే అనిపిస్తున్నది.

ఇందులో విశ్వనాథప్రతాప్‌సింగ్‌కు చేతకానిదీ, చంద్రశేఖర్‌కు మాత్రమే చేతనైనదీ ఏమిటి? అనే ప్రశ్నకు మాత్రం సమాధానం దొరకడం లేదు.

విశ్వనాథప్రతాప్‌సింగ్‌తో సహకరించడం ఇష్టంలేక మొండికేసిన శక్తులు చంద్రశేఖర్ ప్రభుత్వంతో సహకరించాయి. మాజీ ప్రధానితో సహేమిరా సరిపడని స్వవహారాలేవో వ్రస్తుత ప్రధానితో సర్దుబాటుకు వచ్చిఉంటాయి. అప్పుడు లేని 'అనుకూల' వాతావరణం ఇప్పుడు చోటు చేసుకొని ఉంటుంది.

ఏమైతేనేమి దేశమంతటినీ ఎంతగానో భయపెట్టిన డిసెంబర్ 6 ప్రశాంతంగా ముగిసిపోయింది. ఇందుకు ప్రధాని చంద్రశేఖర్‌కు, ఆయన అధికార ప్రదాత రాజీవ్‌గాంధీకి, బి.జె.పి., విశ్వహిందూ పరిషత్‌లకు, బాబ్రీ కార్యాచరణ కమిటీకి దేశప్రజలందరూ, ఆబాలగోపాలమూ ఎంతగానో రుణపడి ఉంటారు.

చంద్రశేఖర్ అధికారంలోకి వచ్చి గట్టిగా నెలరోజులు నిండలేదు. ఇంతలోనే అయోధ్యవై చర్చలు ఎంతో ముందడుగు వేశాయి. గత ప్రభుత్వం కొన్ని మాసాలుగా కృషి చేసినా కానరాని ఫలితం ఇప్పుడు కొద్దిరోజులలోనే అద్భుత ఫలాలనిచ్చింది. ఎడమొగం పెడమొగంగా ఉంటూ వచ్చిన విశ్వహిందూపరిషత్, బాబ్రీ కార్యాచరణ కమిటీ ఎదురెదురుగా కూర్చొని, ఒక్కచోట తలలు చేర్చి ఒకటికాదు రెండుసార్లు చర్చలు జరిపి దేశాన్ని సంభ్రమాశ్చర్యాలలో ముంచెత్తాయి. ఆరునూరైనా ఆరున కరసేవ జరిపి తీరుతామని ప్రకటించిన విశ్వహిందూ, బి.జె.పి. పెద్దలు దానిని విడనాడుకోవడమూ, అద్వానీ అయోధ్య నందర్శించడం ఓహో! ఎన్నెన్ని గొప్ప పరిణామాలో.

అక్టోబర్ 30న అప్పుడే ఆ క్షణంలోనే బాబ్రీమసీదును కూల్చి రామమందిరాన్ని నిర్మించి తీరాలని వీరావేశం ప్రదర్శించిన పెద్దలు డిసెంబరు 6న ఆ తొందర చూపకపోవడంలో అలా భీష్మించుకోకపోవడంలో వారి గొప్పతనం కంటె వారికి నప్పినతనమే స్పష్టంగా కనుపిస్తున్నది. వీరికి గాని వారికి గాని ఇప్పుడు ఈ వ్యవహారంలో తలదూర్చిన వారెవ్వరికిగాని ఆలయమా? మసీదా? అనేది ప్రధాన మీమాంసకాదని, దేశ రాజకీయాలు తమకు అనుకూలించేటట్టు చేసుకోవడమే ప్రధానమని అందుకోసమే అప్పుడు సరిపడని విషయాలన్నీ ఇప్పుడు సరిపడ్డాయని భావించవలసి ఉంది. ఇంతకుమించి ఈ పరిణామానికి గొప్పగా చెప్పుకోదగిన భాష్యమేదీ లేదు.

అప్పుడు కూడా అక్టోబర్ 30 తేదీకి ముందు ఉభయవర్గాలకు రాజీమార్గంగా విశ్వనాథప్రతాప్‌సింగ్ ప్రభుత్వం ఒక ఆర్డినెన్సును జారీ చేసింది. అంగీకరించినట్లే అంగీకరించి పిదప ఉభయవర్గాలూ తిరస్కరించడంతో దానిని ఉపసంహరించుకోవలసి వచ్చింది. అప్పట్లో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ములాయంసింగ్ యాదవ్ ఆడిన నాటకం అందుకు కారణమని రూఢి అవుతున్నది.

అయోధ్యాకాండ పతాక సన్నివేశానికి, పరాకాష్ఠదశకు చేరుకోకపోతే హిందూ మత తత్వశక్తులను నిరోధించి బాబ్రీమసీదును కాపాడాననే పేరు తనకు రాకుండా పోతుందనే భయంతో ములాయం ముస్లిం మత నాయకుల మీద ఒత్తిడి తెచ్చి ఆర్డినెన్సును తిరస్కరింపజేశారని, ఇప్పుడు అవసరం మారినందువల్ల వారిని ఆయన రాజీబాటకు రప్పించారని వార్తలు చెబుతున్నాయి. అలాగే మండల్ కమిషన్ సిఫారసుల అమలుకు నిర్ణయించడం ద్వారా హిందూ సమాజంలోని వైరుధ్యాలను వెలుగులోకి తెచ్చి, వెనుకబడిన తరగతుల వోటు బ్యాంకును కొల్లగొట్టాడనే కోపంతో విశ్వనాథప్రతాప్‌సింగ్‌ను అధికార చ్యుతుడిని చేయడానికి రామజన్మభూమిని ఒక నునిశిత ఆయుధంగా అప్పుడు ప్రయోగించిన బి.జె.పి.కి ఇప్పుడు అట్టి అవసరమేదీ తల ఎత్తలేదు. రామజన్మభూమి-బాబ్రీ మసీదు వివాదం రాజకీయ అవకాశవాదానికి అనుగుణంగా రగులుతూ ఆరుతూ వస్తున్నదని నందేహాతీతంగా రుజువు అయిపోయింది. హిందువుల మత విశ్వాసాలను ఇంత చక్కగా స్వీయలాభాలవేటకు వినియోగించుకోగలుగుతున్న శక్తులకు జోహారులర్పించడం తప్ప వేరేమీ చేయలేము. ఎందుకైతేనేమి, ఎలాగైతేనేమి నిన్నటి వరకూ మహోగ్రంగా రగిలిన వివాదం తాత్కాలికంగానైనా చల్లారుతున్నందుకు సంతోషించవలసిందే.

అద్వానీ రామరథయాత్ర మంచి మొన్నటి అయోధ్య సత్యాగ్రహం వరకు ఉత్తరాదిలో ఉధృతంగా సాగిన హిందూ ఛాందసవాదుల బలప్రదర్శన ముస్లింలపై ఎటువంటి మానసిక ప్రభావాన్ని చూపి ఉంటుందనేది చర్చించదగిన అంశం. వారు భయభ్రాంతులై ప్రతిగా బలప్రదర్శన అవకాశంకోసం ఎదురు చూస్తున్నారా, లేక హిందువుల మత విశ్వాసాలకు తగిలిన 'గాయాలను' సానుభూతితో అర్థం చేసుకొని వాటిని మాన్పేందుకు తాము కొంత సర్దుబాటుకు సిద్ధంకావాలనే అభిప్రాయానికి వచ్చారా అనేది ముందు ముందు గాని తెలియదు. ఏమైనప్పటికీ రాజకీయ నాయకత్వాల సంకల్ప వికల్పాలనుబట్టే దేశంలో మతోన్మాదం రెచ్చిపోవడం సద్దుమణగడం జరుగుతుంటుందని నిర్ద్వంద్వంగా రూఢి అయిపోయింది.

అక్షరాలు నేర్చుకో హక్కులు కాపాడుకో!

మనది ప్రజాస్వామ్య దేశం. మనం నిర్మించుకున్న ప్రజాస్వామ్య రాజ్యాంగం కొన్ని ప్రాథమిక హక్కుల్ని మనకు ప్రసాదించింది. పౌరసత్వం వున్న ప్రతి పౌరునికీ-రాష్ట్రపతి నుంచి రైతు కూలీ వరకు యీ హక్కులు సమానమే, ప్రఖ్యాత రాజనీతితత్వవేత్త హెరాల్డ్ జె. లాస్కీ అభిప్రాయం ప్రకారం "ఏ పరిస్థితులు లేకపోతే ప్రతి వ్యక్తీ తన సంపూర్ణ వ్యక్తిత్వాన్ని సాధించలానికి అవకాశముండదో, అట్టి సామాజిక పరిస్థితులే హక్కులు."

మనందరికీ సమానత్వపు హక్కు, వ్యక్తి స్వేచ్ఛ, మత స్వాతంత్ర్యం హక్కుల పరిరక్షణకై కోర్టుకు పోయే హక్కు, ఓటు హక్కు, విద్యా హక్కు మున్నగునవి వున్నాయి. ఇవేకాక అల్ప సంఖ్యాక వర్గాలకు ప్రత్యేక హక్కులు.

దేశంలోని పౌరులందరూ సమానమేనని, దానికి దనికి-పేద, స్త్రీ-పురుష, కుల-మత విచక్షణలేదని అంటున్నా నిజానికి రాజకీయంగా, సాంఘికంగా, ఆర్థికంగా వేరు వేరు వర్గాల ప్రజల మధ్య అసమానతలు కనబడుతున్నాయి. భూస్వాములు, అగ్రవర్ణాల వారు హరిజన, గిరిజన బడుగు, బలహీనవర్గాల వారిపై "విపక్ష"తో దాడులు చేయడం, మూకుమ్మడి హత్యాకాండ జరపడం మనం చూస్తున్నాం. అన్ని వ్యవహారాల్లో కుల, మతతత్వాలు తొంగి చూస్తున్నాయి. అస్పృశ్యత యింకా పాటించబడుతోంది. స్త్రీ, పురుష భేదం లేదన్నా పురుషాధిక్యత పెత్తనం చెలాయిస్తోంది. నేటికీ ఆమెకు ఆస్తి హక్కు సంక్రమించలేదు. ఇంతా బయట స్వేచ్ఛా, స్వాతంత్రాలు లేక, స్వావలంబన జీవనం లేక అన్నింటికీ తలవంచుకు పోయే 'మూగ బొమ్మే' అయింది స్త్రీ.

దేశంలోని ఏ కొద్ది మందికో మాత్రమే స్వాతంత్ర్యం వచ్చిందేమో, మెజార్టీ ప్రజలకు యింకా రాలేదేమో నన్న పరిస్థితులు సమాజంలో నెలకొని వున్నాయి. పల్లెల్లో భూస్వాములు, పట్నాల్లో పారిశ్రామికవేత్తల కాళ్ల దగ్గర కూలీలు, కార్మికులైన అధిక సంఖ్యాక ప్రజలు ఇప్పటికీ 'బాంచెన్ దొరా' బతుకులే బతుకుతున్నారు.

ప్రభుత్వం నిర్ణయించిన కూలి రేట్లు చెల్లించకపోయినా, పనిగంటలు పెంచినా, ఆడవాళ్లకు తక్కువ వేతనాలు చెల్లిస్తున్నా పాలబుగ్గల పసిపాపలతో దినము 18 గంటలు పనిచెయిస్తున్నా "యిది అన్యాయం, అక్రమం" అని నోరు మెదపలేని స్థితిలో వాక్ స్వాతంత్ర్యం వుంది. "ఇది మా హక్కు- మా హక్కును మమ్మల్ని అనుభవించనీయండి" అని వ్యక్తులో, సంఘాలో డిమాండ్ చేస్తే జైలు గోడ లమధ్య మగ్గడమో, లాకప్ డెత్‌లకు గురికావడమో తుపాకీ తూటాలకు బలికావడమో కొనసాగుతూనే వుంది. చెట్టి చాకిరీ ఇప్పటికీ సర్వత్రా సాగుతూనే వుంది. చదువు సంధ్యలతో ఆడుతూ, పాడుతూ వికసించాల్సిన బాలలు బాల కార్మికులుగా, కూలీలుగా 'రెక్కాడితేనే డొక్కనిండని' స్థితిలో ఫ్యాక్టరీల్లో, హోటల్లో, బార్స్‌లో, హోటల్స్‌లో శక్తికి మించిన చాకిరీతో కొడిగట్టిపోవడం చూస్తున్నాం.

పౌరులందరూ రాజకీయ అధికారాన్ని పొందటానికీ, రాజకీయ వ్యవహారాల్లో జోక్యం కల్పించుకోవటానికీ మనకు ఓటు హక్కు యివ్వబడింది. అయినా, యీ హక్కును అన్ని వర్గాల ప్రజలు సమానంగా, స్వేచ్ఛగా సద్వినియోగం చేసుకోగల్గుతున్నారా? హరిజన, గిరిజన, బడుగు బలహీన, అల్ప సంఖ్యాక వర్గాల ప్రజలు తమ ఓటును స్వేచ్ఛగా వేయలేకపోతున్నారు. ఫలితంగా, ఒకే వర్గం వారు రాజ్యాధికారాన్ని ఏళ్ళు తరబడి హస్తగతం చేసుకోగల్గుతున్నారు, అది మన దేశంలోని సంపన్న, ధనాఢ్య, వర్గమూ, వారిని కొలిచేవారూను.

మత స్వాతంత్ర వున్నా దేశవ్యాప్తంగా పరమతద్వేషం ప్రేరేపించబడుతూ, పడగవిప్పుతూనే వుంది. తక్కువ వర్గాల, వర్గాల మతస్థులపై, అగ్రవర్ణాల, వర్గాల సంపన్నులు దాడులు చేయడం, చంపడం, దైవ మందిరాలను ధ్వంసం చేయడం జరుగుతోంది. రాజకీయ అధికారం ఏది ఎటోచ్చినా వారి చేతుల్లోనే ఉంటున్నది.

కొన్నివర్గాల వారే తరతరాలుగా ఆస్తులకు 'పెట్టి పుట్టడమే' గాక, తమ ఆస్తుల్ని మరింత పెంచేసుకోగల్గుతున్నారు. అనేక వర్గాల వాళ్లు 'పూట బతుకుల్నే' వెళ్లదీస్తూ, తరాలు మారినా ఎదుగుబొదుగు లేని దుర్భర జీవనం సాగిస్తున్నారు. భూపరిమితి చట్టంతో మిగులు భూముల్ని పేదలకు పంచాలని ప్రభుత్వం ప్రయత్నిస్తే భూస్వాములు, పైత్తందార్లు తమ డబ్బుతో, పలుకుబడితో అవాంతో ఆ చట్టం సక్రమంగా అమలు కాకుండా పైరవీలు చేయించగల్గుతున్నారు. ప్రభుత్వాలూ సైతం అధికారంలో వున్న వారి రాజకీయ వ్యూహాలలో భాగంగానే వీటిని చేబట్టడం, నిజాయితీ కొరవడిన కారణంగా వ్యతిరేక వర్గాలలో రాజీపడి నీళ్లు కార్చివేయడం జరుగుతున్నది. ఈ పరిస్థితుల్లో పేద వర్గాలు 'చేతులు ముడుచుకు' కూర్చోవడం మినహా సంఘటిత పోరాటం చేయలేకపోతున్నారు.

ఇలా, కొందరి ప్రాబల్యం, తమలోని అజ్ఞానం కారణంగా మన దేశంలోని పౌరులందరూ తమ హక్కుల్ని సమానంగా, సక్రమంగా అనుభవించలేకపోతున్నారు. సంపద, అధికారం, పలుకుబడి, విద్య వున్న వర్గాల ప్రజలతో పోల్చి చూస్తే, హరిజన, గిరిజన, బడుగు, బలహీన, అల్ప సంఖ్యాక వర్గాల ప్రజలు తమ హక్కుల్ని అనుభవించలేకోల్పోతున్నారన్నది నిర్వివాదం. ఇందుకు ప్రధాన కారణం పేదలుగా, కూలీలుగా, కార్మికులుగా, చేతివృత్తులుగా బతుకులీడుస్తున్న యీ వర్గాల ప్రజల్లో తరతరాలుగా "నిరక్షరాస్యత" పేరుకుపోవడమే! అంటే, మానవ హక్కుల్లో అత్యంత ప్రత్యేకత కల్గిన "విద్యాహక్కు" యీ వర్గాల ప్రజలకు అందకుండా, అనుభవానికి రాకుండా పోవడమేనని చెప్పకతప్పదు.

ఈ కారణంగా వీళ్ల జీవితాల్లో దారిద్ర్యం, మౌఢ్యం, సామాజిక నిస్సహాయతిష్టవేయడం, తత్ఫలితంగా తమకున్న హక్కు లేమిటో, వాటిని ఎలా అనుభవించాలో, ఏ విధంగా వాటిని కాపాడుకోవాలో తెలియని అమాయక, చైతన్య రహిత స్థితిలో 'గుడ్లప్పగించి చూస్తూ' వుండిపోవడం జరుగుతోంది.

అందుకే, నిరక్షరాస్యతా పెనుభక్షి కరాళ నృత్యం చేసే వోట ఏ మానవ హక్కులకు తావులేదన్నది చరిత్ర చాటుతున్న నిజం! కనుకనే మనం అక్షరాలు నేర్చుకోవాలి! మన హక్కుల్ని కాపాడుకోవాలి!!

-అంకం ఏసురత్నం.

ఈరోజు మానవ హక్కుల దినోత్సవం
ఆ సందర్భంగా ఈ వ్యాసం ప్రత్యేకం

ఆకాశనగరం

హాంకాంగ్‌లో మన్న బ్యాంక్ ఆఫ్ చైనా సౌధం 70 అంతస్తులతో 367 మీటర్ల ఎత్తువుంది. ఈ రెండింటిని దగ్గరిగా గేలా బాంకాంగ్‌లో 420 మీటర్ల ఎత్తున 120 అంతస్తుల మరో దివ్య హర్మ్యం నిర్మిస్తున్నారు.

ఇప్పటికే ఉన్న మహాసౌధాలలో హాంకాంగ్ బ్యాంక్ ఆఫ్ చైనా భవనం చిన్నదే. న్యూయార్క్‌లోని ఎంపైర్ స్టేట్ బిల్డింగ్ 381 మీటర్ల ఎత్తు, నగరంలోనే ఉన్న నబుల్ ట్రేడ్ సెంటర్ నిర్మించిన 415 మీటర్లు, 417 మీటర్లు ఎత్తు గల భవనాలు, చికాగోలో 443 మీటర్లున్న 'సియర్స్ టవర్' ఉన్నాయి.

ఇప్పుడు జపాన్‌లో నిర్మించతలపెట్టిన 'స్కైసిటీ' ఆకాశ నగర సౌధం మీటిన్నీటి తలతన్ని వుంది. 1,000 మీటర్ల ఎత్తున నిర్మాణం జరుగనున్న ఆ ఆకాశ నగరంలో 35 వేల మంది నివాసం ఉంటారు. ఇదికాక 1 లక్ష మంది పిల్చుంది పనిచేయగల కార్యాలయాలు కూడా ఉంటాయట.

అంతరిక్షంలో అద్దెలున్న నగరం

ప్రపంచంలో మహా ఖరీదయిన నగరాల్లో కెల్ల మొదటి స్థానం ఆక్రమించిన మహానగరం లండన్. ఇక్కడ ఏడాదిలోనూ అద్దెలు 29 శాతం పెరిగాయి.

25 శాతం అద్దెలు పెరిగిన పారిస్, ఫ్రాంక్ ఫర్ట్ నగరాలు ద్వితీయ స్థానంలోను, 15 శాతం మాత్రమే పెరిగిన మాడ్రిడ్, బ్రసెల్స్ నగరాలు తృతీయ స్థానంలోను నిలిచాయి.

లండన్‌లో చదరపు అడుగు 60 పౌండ్లు, పారిస్‌లో 43 పౌండ్లు, ఫ్రాంక్ ఫర్ట్‌లో 33 పౌండ్లు, మాడ్రిడ్‌లో 35 పౌండ్లు అద్దె చలామణిలో ఉంది.

ధరలు - పన్నులు ఇంతకన్నా దారుణంగా ఉంటున్నాయి. ఒక అధునాతన కార్యాలయంలో ఒక్క వేస్ట్ పేపర్ బాస్కెట్ పెట్టాలీ అంటే, దాని ఖరీదు, పన్నులు- అది ఆక్రమించే స్థలం దాని అరువు పాలనలన్నీ కలిసి 88 పౌండ్లు, పారిస్‌లో 53, ఫ్రాంక్ ఫర్ట్‌లో 38, మాడ్రిడ్‌లో 41 పౌండ్లు పెట్టబడి అవుతున్నది.

(నిన్నటి తరువాయి)

రాముడెక్కడ రహీమ్ ఎక్కడ ఈశు-ఏసు ఒక్కరుకాదా?

అలా కల్పించబడిన దేవుళ్లు అయోధ్యలో రాముడు పుట్టాడు, ఆ బాబరీ మసీదు వున్నచోటే రాముడు పుట్టాడు అన్ని యెవరో చెప్పటం, దాని మనవాళ్లు నమ్మగోలే చేయటం హాస్యాస్పదము. అమాయక ప్రజల్ని రెచ్చగొట్టడం తద్వారా దేశ నాశనానికి దారితీయడం గర్హించదగిన విషయము. అసలు లేని దేవుడు పుట్టాడని చెప్పినవారికి వేదాలలోని విషయం, వేదాలు గురించి తెలియకేపోవచ్చును గానీ, పీఠాధిపతులు, మతాధిపతులూ ప్రజలకు తెలియజెప్పవలసిన అవసరం యిప్పుడెంతయినా వున్నది. అనేక వూహించని ప్రమాదాల్లోంచి దేశాన్ని కాపాడవలసిన బాధ్యత కూడా వున్నది. ఎవరి మత విశ్వాసాలు వారివి. మెవరు మెవరినీ నిందించరాదు. ఒకరి ప్రవర్తన మరొకరికి యస్మాన్నోద్విజతేలోకో, లోకాన్నోద్విజతే చయ యిబ్బందినిగానీ కష్టనష్టాల్నిగానీ కలిగించరాదు. మా దేవుడు అక్కడే పుట్టాడు మసీదు తీసివేసి మా దేవాలయం అక్కడే కట్టితీరాల్సిందేననడం మూర్ఖత్వమే అవుతుంది. వేదవిషయం, మానవ జీవిత పరమావధి తెలిసినవారెవరూ దానిని ఆమోదించరు. ఆమోదించరాదు. యీ విషయం, రాజ్యాధినేతలు, న్యాయాధిపతులూ, యీ సమస్యకు సంబంధించిన యెల్లరు అర్థం చేసుకొన ప్రయత్నిస్తారని తలుస్తాను.

యీ రామజన్మ భూమి విషయంలో కొన్ని విషయాలు చూద్దాము. మనం యిప్పుడు కలతచెందుతున్న ఆ శ్రీరామచంద్రుడిని గురించి, అథర్వణ వేదమునకు సంబంధించిన (బ్రాహ్మణము) ఉపనిషత్తు - "రామతాపిన్యుపనిషత్"లో యేమి చెప్పబడిందో చూడండి. "రమంతే యోగినో నంతే నిత్యానందే చిదాత్మని, ఇతి రామపదేనా సౌ పరంబ్రహ్మ" "బిధీయతే, చిన్మయ స్యాద్వితీయస్య నిష్కళస్యా శరీరిణః, ఉపాసకానాం కార్యార్థం బ్రహ్మణోరూప కల్పనా, రూపస్థానాం దేవతానాం పుంస్త్వంగా స్త్రీత్వ కల్పనా..." అని భగవతోపాసకులకు వీలుగా వుండేందుకు, ఆ శ్రీరామునికి అంటే "రామ" అనే అక్షరముల (మంత్రము) యొక్క శక్తిని పొందితరించేందుకు, ఆ శ్రీరామ మంత్రానికి, శ్రీరాముడనే రూపము కల్పించబడింది అని చెప్పబడింది. దశరథుడు అంటే పది రథములు గలవాడు (పంచకర్మేంద్రియాలు, పంచజ్ఞానేంద్రియాలు) దశేంద్రియములు గలవాడు - జీవుడూ అలాగే రమయితే యితిరామః అని వున్నది. అలాగే సీత అంటే నాగలికర్రు అని అర్థము. యీ సీతను భూజాత, నాగలి చాలులో పుట్టిందన్నారు. దాని అర్థం ఏమిటి? వ్యవసాయాత్మికా బుద్ధిః, మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారము వీటితో జీవుడు వ్యవసాయం అంటే కృషిచేసి సీత అనే మూల ప్రకృతిని జీవాత్మ పొందాలి అని, యీ ఉపనిషత్తులోనే సీతను గురించి యిలా చెప్పబడింది. "శ్రీరామ సాన్నిధ్యన, రాజ్జగదాధారకారిణీ, ఉత్పత్తి స్థితి సంహారకారిణీ సర్వదేహినామ్, సా సీతాభవతి జ్ఞేయా మూల ప్రకృతి సంజ్ఞికా, ప్రణవత్వాత్ప్రకృతిరితి వదంతి బ్రహ్మవాదిన ఇతి..." అని, సీత అంటే మూల ప్రకృతి యొక్క సంజ్ఞ అన్ని చెప్పబడింది. యీ సీతను గురించి "సీతోపనిషత్"లో ఓందేవాహవై ప్రజాపతి మబ్రువన్ కా సీతా కింరూపమితి, సహోవాచ ప్రజాపతిః, సా సీతా ఇతి మూల ప్రకృతి రూపత్వాత్సా సీతా ప్రకృతి స్మృతా, ప్రణవ ప్రకృతి రూపత్వాత్సా సీతా ప్రకృతి రుచ్యతే, సీతా ఇతి త్రివర్ణాత్మా సాక్షాన్మాయా మయీ భవేత్, విష్ణుః ప్రపంచ బీజంచ మాయా "ఈ" కార ఉచ్యతే, "స" కారస్సత్య మమృతం ప్రోక్తః సోమశ్చకూర్త్యతే, "త"కార స్తార ఆత్మ్యాచ వైరాజః ప్రస్తరస్మృతః, "ఇ" కారరూపిణీ సోమామృతావ యవరే వ్యలంకారస్రక్ మౌక్తి కాద్యోభణాలంకృతా మహామాయా అవ్యక్త రూపిణీ వ్యక్తి భవతి... అని యున్నది. స+ఈ+త= సీత

ఇలా పురాణాల్లో అక్షరముల యొక్క శబ్దములకు రూపాల్ని కల్పించి, విగ్రహారాధనను మానవుని సౌకర్యార్థం ఋషులు ప్రవేశపెట్టారే తప్ప, అసలు అక్కడ రాముడూలేడు, సీతా లేదు. అసలు భగవంతుడికి ఏ మతమూ రూపము వున్నదని అంగీకరించదు. అసలు రూపమేలేని భగవంతుని కొలిచి తరించేవారు, భక్తితో పాటలు పాడి తరించేవారూ, జపతపములు చేసి తరించేవారూ అంతా చివరికి ఆ అవ్యక్తరూపాన్ని (తేజస్సు) పొందుతారేతప్ప, అవతారాలుగానీ, రూపములుగానీ పొందటం జరుగదు. యీ విగ్రహారాధన, పూజలూ, అవ్యక్తశక్తిని వూహించి ఆకళింపు చేసుకోలేనివారి కొరకు ప్రవేశపెట్టటం జరిగింది.

ఒక ఆశ్రమంలోనో, అరణ్యంలోనో, కళ్ళు మూసుకుని తపస్సు చేసుకొనే వ్యక్తి ఏ విగ్రహాన్ని, ఏ అవతారాన్ని ఉపాసిస్తాడు. తాను జపం చేస్తుండే మంత్రంలోని అక్షరాలయొక్క శబ్దాన్ని మాత్రమే ఉపాసన చేస్తాడు. ఆ అక్షరాల యొక్క శబ్దము తేజశ్శక్తిగా మారి ఆ తేజశ్శక్తిలో లీనమయి మానవుడు తరించి మోక్షాన్ని పొందుతాడు.

అంతేగానీ మా దేవుడు వండవలసిన చోట మీ దేవుడు వుండరాదనడం మూర్ఖత్వమే అవుతుంది. హిందువులకొక దేవుడు, ముస్లింలకొక దేవుడు, క్రైస్తవులకొక దేవుడు చొప్పున యింత మంది దేవుళ్లు లేరని, "ఏకంసత్-విప్రమేవా అద్వితీయం" అని హిందూ శాస్త్రాలు చెపుతున్నాయి. అందరి దేవుళ్ళూ ఒకటే. తెలియనివారు అన్నపుడూ తెలియజెప్పాల్సిన బాధ్యత మనందరిదీను రామ్-రహీమ్ ఏక్ హై, ఈశ్వర్ అల్లా తేరేనామ్. యిలాగే (ఈశ-ఏసు) (క్రీస్తు-క్రీస్తు) యీ శబ్దాలు చూడండి ఎంత సన్నిహితంగా వున్నాయో.

ఓం తత్సత్
ఏకం సత్

నమోనావదమ నమోనాభునక్త నమచీ స్యాం నరతాతః పై
తేజస్వీనావధీతమస్తు॥ ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

-వి.సి.వి. కర్మ

మంచిమాట

మతియుపారిట్లు చెప్పుచున్నారు: "నోసికొని పోవగిన దయ్యు, దరలయినదయ్యు, విడిపించుకొని సిద్ధాధ్యమగు బంధమే నిక్కమయినబంధము. ఈ బంధము (కామబంధము)ను ద్రెంచుకొని ఆశలను వీడి ప్రజ్ఞావంతులు వనియింతురు."

భగవద్గీతము

గుడ్డివాడికీ రంగులు తెలుసు!

'గుడ్డివాడెరుగునా కుందనపు చాయ' అని తెలుగులో ఓ సామెత వుంది. నిజానికి సామెతలన్నీ- ఏ భాషలోనయినా సరే- వాస్తవమూ జీవితానుభవమూ ఉట్టిపడే నజీవనమయిన సత్యాలే కాని ఆధునిక ప్రపంచం సాధిస్తున్న అపారమయిన అభివృద్ధిక్రమంలో అవి చెదిరి శిథిలమయిపోతూ అబద్ధాలయి కూచుంటున్నాయి!

అక్షరమ్ముక్క రానివాడికి- మూడుకాళ్ళ ముసలివారికి సైతం అక్షరాలు దిద్దించకండానే గుణింతాలు - బట్టీపెట్టించకుండానే సుళువుగా చదువమ ప్రాయను నేర్పిస్తున్న మన కాలంలో, గుడ్డివాడుకూడా కుందనపు చాయ యిట్టే తెలుసుకునే గొప్ప వద్దతిని ఆస్ట్రియన్ ఇంజనీర్లు రూపొందించారు. అంధులకోసం, అంగవికలురకోసం - వారి జీవితాన్ని సులభం చేసేందుకోసం- ఇటీవలి సంవత్సరాల్లో జరుగుతున్న అపూర్వ పరిశోధనల్లో ఇది కూడా ఒకటి. దీనిద్వారా అందులు సైతం వస్తువుల రంగులు, రంగుల్లో భేదాలను తెలుసుకొనే వీలవుతుంది.

అగ్గిపెట్టె సైజులో ఆస్ట్రియన్ ఇంజనీర్లు రూపొందించిన ఈ సాధనం 'కాంతి- పరావర్తనం' సిద్ధాంతంపై ఆధారపడి పనిచేస్తుంది. రంగుల్లో సూక్ష్మమయిన వ్యత్యాసాలను కూడా గుర్తించగల ఈ యంత్రంలో ఓ మైక్రో కంప్యూటర్ కూడా ఉంది. అది రంగు భేదాలను బట్టి యాభై వర్గాల వరకు అతి నిర్దుష్టంగా చెప్పగల్గుతుంది.

దీనిని ఉపయోగించేవారు తాము ఏ వస్తువు రంగులను తెలుసుకోవలసి వుందో దానికి ఎటురుగా దీనిని ఉంచాలి. ఉంచగానే ఈ యంత్రంలోంచి ఓ వెలుగురేఖ వెల్లివిరుస్తుంది. ఆ ప్రకాశాన్ని దానిలోని మైక్రో కంప్యూటర్ రికార్డు చేస్తుంది. ఆ వెంటనే కంప్యూటర్ ఆ వస్తువు రంగు ఏమిటో నిర్ణయించి ఆ వ్యక్తికి నిర్లీతమయిన ధ్వని ద్వారా ఆ విషయం తెలియజేస్తుంది. ఈ ధ్వని మాధ్యమం ద్వారా వ్యక్తి ఆ వస్తువుయొక్క రంగును తక్షణం గుర్తించి చెప్పగలుగుతాడు.

'జీ'

'నిప్పు'లాంటి నిజాలు

నేటి భారతదేశంలో 'శాంతి, అహింస, మతసామరస్యం, పెంచి పోషించేందుకు 'నాటి' గాంధీ (మహాత్ము)లు, కరువయ్యారు. ఖలిస్తాన్ ఉగ్రవాదులు, ఆజాద్ కాశ్మీర్‌లో శిక్షణ పొంది, 'కాశ్మీర్'ను కబళించజూచే పాక్ మిలటెంట్లు, బోడో ఉల్ఫా విమోచనోద్యమకారులు- 'గాడ్సే'ల్లా 'దేశ'పాభాగ్య, సమగ్రతలకు సమాలుగా పరిణమిస్తున్నారు. ప్రభుత్వ సారథులు పంచకూళ్ళకషాయంలో అతుకుల బొంతలు గాతయారై అంతర్గతకలహాలతో, అధికార దాహంతో పదవీ సుస్థిరతే తమ పరమార్థంగా నమ్ముకొని, విలువలు కాలరాస్తున్నారు. అర్థబలం, అంగబలం- దేశ ప్రగతికీ, జాతి సంక్షేమానికి తోడ్పడక, స్వార్థ ప్రయోజనాలకు, విభిన్న రాజకీయ నాయకుల మధ్య, కక్షలు, కార్పణ్యాలను నిలయపుతున్నవి. పదవులు దొరకని పెద్దలు, పార్టీ ప్రభుత్వ పెద్దల మీద బురద చల్లుతున్నారు. ప్రతి పార్టీలో అసమ్మతివర్గం- ఆ పార్టీ మనుగడకే ఒక సవాలుగా దాపురిస్తున్నది. కొంతమంది రాజకీయ (వి) నాయకులు సైద్ధాంతిక, నీతి నియమాలకు, తిలోదకాలిచ్చి, భవిష్యత్తులో తమ తను దీర్ఘకాలిక ప్రయోజనాలకు ముద్రతుల పేరుతో ఒడంబడికలు ఎంతో నాటకీయంగా కుదుర్చుకుంటున్నారు. ప్రస్తుతం దేశంలో సుస్థిర ప్రభుత్వ స్థానానికి ఏ ఒక్క పార్టీకి అర్హతలేని రాజకీయ దిగజారికం రాజ్యమేలుతున్న నేపథ్యంలో మండల్ కమిషన్, రామజన్మభూమి సమస్యలు, సరిహద్దు రాష్ట్రాలలో ఉగ్రవాద కార్యకలాపాలు రాజ్యమేలుతున్నవి గనుకను, దేశంలో నేటి క్లిష్ట ఆర్థిక పరిస్థితి దృష్ట్యాను మధ్యంతర ఎన్నికల నివారణకు, రాష్ట్రపతి గూడ మధ్యేమార్గం ఆలోచించక తప్పని పరిస్థితి ఏర్పడింది. మన దేశ రాజకీయరంగానికి త్వరలో శుభఘటియలు, రావాలని కాంక్షిద్దాం!

తుళ్లూరి రాజుమోహనరావు,
గుంటూరు.

బుద్ధుని బదులు సెక్యులర్ గణేశ్?

బుద్ధ విగ్రహం కోసం కోట్లు ఖర్చు చేశారని శ్రీ రామారావుని విమర్శించిన ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి హుస్సేన్ సాగర్‌లోని జిబ్రాల్టర్‌పై బుద్ధ విగ్రహానికి బదులు వినాయకుడ్ని ప్రతిష్ఠిస్తే బాగుంటుందనడం అనుచితం. ప్రతి దేవాలయంలోను ఉండి పూజలందుకోనే విఘ్నరాజు సాగర్‌లో అనవసరం. సెక్యులరిజం గురించి మాట్లాడే కాంగ్రెస్ వారు

PUBLIC NOTICE

M/s Nageswara Rao Estates Ltd.,

14-14-21, Mallikarjuna Rao Street, VIJAYAWADA-520 003 .

This has reference notice of published in Andhra Bhoomi relating to the proposed Annual General Meeting of M/s. Nageswara Rao Estates to be held on Monday i.e. 10th December, 1990 at Hotel Khandhari. The public are hereby informed that the publication made on 28th November, 1990 at the instance of Shri Vamaraju Chakrapani is full of incorrect facts. A suit is pending in O. S. 365 of 1990. questioning the status of Sri Vamaraju Chakrapani and others as directors and assuting that Plaintiffs in the said suit continued to be the Directors of M/s. Nageswara Rao Estates Ltd. There were no transfers of shares effected in favour of Sri Vamaraju Chakrapani or any other person. No consideration was paid By Sri Vamaraju Chakrapani or any other person. The Fascimile of the share certificate is furnished to show that the transfer is only a myth.

As per the books of accounts and statutory registers maintained by the company paid up capital is 10.83 lakhs, out of which none of the shares has been transferred to anybody. The statement of Shri Vamaraju Chakrapani as regards paid up capital in the stated notice is not at all true and correct. The impunged publication is made by Shri Vamaraju Chakrapani to create problems for the Nageswara Rao Estates Limited effectively functioning and publishing various papers and also obtaining credit from the Banks.

Shri Vamaraju Chakrapani has no authority to issue the notice calling for annual general meeting to be held on 10-12-90 at Hotel Khandhari. Even if such a meeting is held, it is not valid.

For **Nageswara Rao Estates Ltd.,**
S. RADHAKRISHNA,
Chairman.

ANDAVILLI ASSOCIATES
CHARTERED ACCOUNTANTS

Phone 47866
Venkateswara Complex
Adjacent to Hotel Kandhari
Pandit Road Vijayawada 520010

4-12-1990

CERTIFICATE

This is to certify that the Shareholders and their holdings as appearing in the Combined Register of Members & Share Ledger as on 4-12-1990 of M/s NAGESWARARAO ESTATES PRIVATE LIMITED(hence converted in to Public Limited Company on 25-1-1989),14-14-21,Mallikarjunarao Street,Gandhinagar,Vijayawada is as follows:

Sl No	Folio No	Name	No of shares	Value Rs
1	1	Smt S Kamakshamma	1076	1,07,600
2.	5&6	Smt S Seshamma	359	35,900
3.	9	Sri S Nageswararao	1979	1,97,900
4	13&14	Sri S Radhakrishna	1684	1,68,400
5.	17&18	Smt S Rajeswari	462	46,200
6	25	Miss S Ramayamma	590	59,000
7	29	Sri P Satyanarayana	295	29,500
8.	33	Smt D Leela Bhramma	50	5,000
9.	37	M/s Sambhu Prasad & Sons Pvt Ltd	1255	1,25,500
10	41	Sri J V Subbarao	50	5,000
11.	43	M S Kini	155	15,500
12.	45	Sri K Venkatarao	105	10,500
13	47	Smt P Lakshmi Sailaja	85	8,500
14	49	Sri V Sundaram	150	15,000
15	51	Sri R Gopalakrishnan	145	14,500
16.	53	Sri Ganti Ramalingam	50	5,000
17	55	Sri P Venkatram	50	5,000
18.	57	Sri P Ramarao	50	5,000
19	59	Sri S Sreeramamurthy	135	13,500
20	61	Sri P Ramaswami	75	7,500
21.	63	Sri P Ananta Padmanabh	50	5,000
22.	65	Dr P S N Murthi	110	11,000
23	67	Sri P V Bhujanga Rao	50	5,000
24	69	Smt P L N Ratnam	75	7,500
25.	71	Master S V S.Arvind	250	25,000
26	73	Miss P Rama	80	8,000
27	75	Master Siva Prasad Venkat Rao	50	5,000
28.	77	Sri P.Ramachandra rao	60	6,000
29	79	Smt Ganti Kamakshi	105	10,500
30	81	Sri M.S.Ramesh	100	10,000
31.	83	Sri M.sarabhoswarama sarma	50	5,000
32	85	Smt P.Nageswaramma	290	29,000
33.	87	Sri G K S Sarma	10	1,000
34.	91	Sri G V Subbarao Trustee ADN	725	72,500
35	93	Smt Y Vimalvalli Sarojini	25	2,500
		Total	10830	10,83,000

For ANDAVILLI ASSOCIATES

(A V NARASIMHARAO)Proprietor

ప్రగతిపథంలో కైనెటిక్ ఇంజనీరింగ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 8

ద్విచక్ర వాహనాల తయారీలో ప్రపంచ వ్యాప్తంగా పేరెన్నికగన్న కైనెటిక్ ఇంజనీరింగ్ లిమిటెడ్ సంస్థ 1989-90 సంవత్సరంలో రు.125 కోట్ల టర్నోవర్ సాధించిందని సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ శరీష్ కోటేచా విలేకరుల గోష్ఠిలో వెల్లడించారు. నగరం నడిబొడ్డున, సెక్రటేరియట్ ఎదురుగా నెలకొల్పిన కైనెటిక్ లూనామోపెడ్ల నూతన షోరూమ్ శ్రీ కొఠారి డిస్ట్రిబ్యూటర్స్‌ను ఆయన ప్రారంభించారు. సభకు ప్రముఖ పారిశ్రామికవేత్త, లయన్స్‌క్లబ్ ఫస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ శ్రీ ఒ.పి.గోయంకా అధ్యక్షత వహించారు.

నూతన షోరూమ్ ప్రారంభోత్సవం సందర్భంగా కైనెటిక్ సంస్థ నూతన ఉత్పత్తి 'లూనాస్పార్క్ డీలక్స్'ను శ్రీ కోటేచా మార్కెట్‌కు విడుదల చేశారు. తమ సంస్థ ప్రతి ఏటా ఉత్పత్తి చేస్తున్న 2 లక్షల 40 వేల మోపెడ్లకు స్వదేశీ మార్కెట్‌తోపాటు విదేశీ మార్కెట్ కూడా లభిస్తోందని, ఏడాదికి 4 వేల మోపెడ్లను పొంగరికి ఎగుమతి చేస్తున్నామని శ్రీ కోటేచా తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో శ్రీ కొఠారి డిస్ట్రిబ్యూటర్స్ తమ 46వ రిటైల్ డీలర్‌ని, దేశవ్యాప్తంగా తమ షోరూమ్‌ల సంఖ్య 500కు చేరిందని తెలిపారు. వచ్చే జనవరిలో తమ సంస్థ లూనా కొత్త మోడల్ 'మాగ్నమ్'ను మార్కెట్‌లో ప్రవేశపెడతామని తెలిపారు.

గ్రామీణబ్యాంకు ఉద్యోగుల పేతనాల సాధనకు సమగ్ర పథకం

హైదరాబాద్, డిశంబరు 8:

జాతీయ పారిశ్రామిక ట్రిబ్యునల్ నిర్ణయించిన రీతిలో, గ్రామీణబ్యాంకు ఉద్యోగుల పేతనాలను వాణిజ్య బ్యాంకుల ఉద్యోగుల పేతనాలతో సమానం చేయాలన్న తమ వాదనను, తెలియచేయటానికి, అఖిల భారత గ్రామీణ ఉద్యోగుల సంఘం నాయకులు, కేంద్ర ప్రభుత్వం నియమించిన అదికారుల బృందాన్ని నవంబర్ 29న బొంబాయిలో కలుసుకున్నట్లు గ్రామీణబ్యాంకు సంఘం అధ్యక్షులు శ్రీ కె. రాజేంద్రప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ విషయాన్ని పరిశీలించి, త్వరలో ఒక నిర్ణయం తీసుకోవటానికి, కేంద్రప్రభుత్వం, నాబార్డ్, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంకర్స్ అసోసియేషన్, కేంద్రప్రభుత్వ ఆర్థిక సంయుక్త కార్యదర్శులతో కూడిన ఈ క్వేషన్ సంఘాన్ని నియమించినట్లు ఆయన తెలిపారు.

ఈ చర్యల్లో తమ పేతనాలను, ఈ నెల 30వ తేదీలోగా సవరించగలరన్న ఆశాభావాన్ని గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల సంఘం ప్రతినిధుల నాయకులు వ్యక్తపరిచారు. ఇది జరగని పక్షంలో కలకత్తాలో జరిగే, అఖిల భారత ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల సంఘం కేంద్ర కమిటీ సమావేశంలో, తమ కోర్కెల సాధనకై, ఒక కార్యాచరణ పథకాన్ని రూపొందించుకుంటామని, ఈక్వేషన్ కమిటీ సభ్యులకు, ఆ సంఘం అధ్యక్షుడు, పార్లమెంట్ సభ్యుడు శ్రీ అషీస్‌సేన్ ప్రధాన కార్యదర్శి శ్రీ దిలీప్ ముఖర్జీ/తెలియచేశారు. ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పి.ఎస్.ఎస్.రావు శ్రీ శ్రీనివాసరావు తెలియచేశారు.



NAGESWARA RAO ESTATES PRIVATE LIMITED

(INCORPORATED UNDER THE COMPANIES ACT. 1913)

Registered Office : **14-14-21, Mallikarjuna Rao Street, VIJAYAWADA-3**

THIS IS TO CERTIFY that the person(s) named in this Certificate is/are the Registered Holder(s) of the within mentioned share(s) bearing the distinctive Number(s) herein specified in the above Company subject to the Memorandum and Articles of Association of the Company and that the amount endorsed hereon has been paid-up on each such share

EQUITY SHARES, EACH OF Rs. 100/-

Amount Paid-up per share Rs. 100/
Call(s) Paid-1st Call Date Rs. –
2nd Call Date Rs. –

Reg Folio No. 13 Certificate 140

Name(s) of holder s) Sri S Radhakrishna
no 1, Lay Avenue, Mylapore
Madras 600004

No. of shares held Thirty (In words) (30) (In bold figures)

Distinctive No(s) From 9451 To 9480

Given under the Common Seal of the Company
this Twelth day of January 1988.

Director

Managing Director

I, V. V. Krishna Reddy, Notary of Vijayawada, Krishna District Andhra Pradesh, India certify and attest that this [illegible] copy found [illegible] copy

In faith and testimony whereof I have hereto subscribed my [illegible] and set and affixed my seal of office

V.V. Krishna Reddy
NOTARY
APPOINTED BY GOVT OF A P
VIJAYAWADA

Back side of Certificate No. 140

MEMORANDUM OF TRANSFERS OF SHARE(S) MENTIONED OVERLEAF

Date	Transfer No.	Register Folio	Name(s) of Transferee(s)	Authorised Signatory/ Secretary
			NOTARY V.V.K REDDY VIJAYAWADA INDIA	

NAGESWARA RAO ESTATES PRIVATE LIMITED

(INCORPORATED UNDER THE COMPANIES ACT 1913)

Registered Office : **14-14-21, Mallikarjuna Rao Street, VIJAYAWADA-3**

THIS IS TO CERTIFY that the person(s) named in this Certificate is/are the Registered Holder(s) of the within mentioned share(s) bearing the distinctive Number(s) herein specified in the above Company subject to the Memorandum and Articles of Association of the Company and that the amount endorsed hereon has been paid-up on each such share

EQUITY SHARES, EACH OF Rs. 100/-

Amount Paid-up per share Rs. 100/-
Call(s) Paid-1st Call Date Rs. Nil
2nd Call Date Rs. Nil

Reg. Folio No. 13 Certificate 032

Name(s) of holder s) SRI S. RADHAKRISHNA

No. of shares held Five hundred (In words) (500) (In bold figures)

Distinctive No(s) From 3211 To 3710

Given under the Common Seal of the Company
this Twelfth day of July 1984

Director

Managing Director

I, V. V. Krishna Reddy, Notary of Vijayawada, Krishna District Andhra Pradesh, India certify and attest that this [illegible] compared with original found [illegible] true xerox copy

In faith and testimony whereof I have hereto subscribed my [illegible] and set and affixed my seal of office

V.V. Krishna Reddy
NOTARY
APPOINTED BY GOVT OF A P
VIJAYAWADA

Back side of Certificate No. : 032

MEMORANDUM OF TRANSFERS OF SHARE(S) MENTIONED OVERLEAF

Date	Transfer No.	Register Folio	Name(s) of Transferee(s)	Authorised Signatory/ Secretary
			NOTARY V.V.K REDDY VIJAYAWADA INDIA	

టెలికమ్యూనికేషన్లు:ఆంధ్రప్రదేశ్

ఎర్త్ టెస్టర్స్(అనుబంధాలతో)సరఫరాకై టెండరు

ఎ.పి.టెలీకాం సర్కిల్‌లో ఉపయోగార్థమై, టెండరు డాక్యుమెంటునకు జత చేయబడిన స్పెసిఫికేషన్ ప్రకారం ఎర్త్ టెస్టర్స్ (అనుబంధాలతో) సరఫరాకై పేరుపొందిన సంస్థలనుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండరు డాక్యుమెంటును 'స్టాఫ్స్ ప్లానింగ్' సెక్షన్, చీఫ్ జనరల్ మేనేజర్‌వారి కార్యాలయం, టెలికమ్యూనికేషన్లు, ఆంధ్రప్రదేశ్ సర్కిల్, 5 ఫ్లోర్, రూమ్‌నం.501, దూరసంచార్‌భవన్, నాంపల్లిస్టేషన్‌రోడ్, హైదరాబాద్-500 001వారి కార్యాలయంనుండి టెండరు ఫారం ఖరీదు (తిరిగి ఇవ్వబడదు) క్రింద. అకౌంట్స్ ఆఫీసర్ (ఫైనాన్స్), చీఫ్ జనరల్ మేనేజర్, టెలీకాం, ఎ.పి. హైదరాబాద్‌వారి పేర్న రు.50/-లకు ఏదేని షెడ్యూల్ బ్యాంకుపై తీసిన డి.డి లేదా ఈ కార్యాలయం లెజరీనుంచి నగదు రసీదు (ఎసిజి-67)ను వ్రాతమూలకమైన అభ్యర్థనపై పొందవచ్చును. అవసరమైన సుమారు పరిమాణం 250 నం.లు. టెండరుతోపాటు రు.20,000/-ల ధరావత్తుసొమ్ము చెల్లించవలెను. విజయం పొందిన టెండరుదారులు రు.1,00,000/-ల సెక్యూరిటీ డిపాజిట్ దాఖలుపరచవలసి యుండును.

టెండరు అంగీకరించు లేదా తిరస్కరించు హక్కు చీఫ్ జనరల్ మేనేజర్, టెలీకాం, ఎ.పి, హైదరాబాద్-500 001వారు కలిగియున్నారు.

1. టెండరు డాక్యుమెంటు అమ్మకం ఆఖరుతేది-18-12-90 సా.5 గం.లు.
2. టెండరు దాఖలుపరుచుటకు ఆఖరుతేది-27-12-90 మ.4 గం.లకు.
3. టెండరు తెరుచుతేది-27-12-90 3 గం.లకు.

దక్షిణ మధ్య రైల్వే

టెండర్ల బహిరంగపిలుపు

నం.CW148.WV.4564 తేది:29-10-90

ఈ క్రింది పనులకుగాను పర్సెంటేజి/రేటువద్దతిపైన సీలువేసిన కవర్లలో ప్రకటనపై ఓపెన్ టెండర్లు అనుభవజ్ఞులైన కాంట్రాక్టర్లనుండి 11-1-91నాడు మ 1-00 గం.ల వరకు కోరబడుచున్నవి.

వ. సం.	పనిపేరు	విలువ రూ.	ధరావత్తు సొమ్ము డిపాజిట్ రూ.
1	Kazipet-Balharshah section: Mankkgarh (MAGH)-Gadchandur (GDCR) Lifting of track by 75mm to 100mm between Kms 0.5 to 27.5.	8,64,000/-	17,280/-
2.	Kazipet-Balharshah Section: Bellampali-C.T.R(S) with 52 kgs rails class II on CST-9 sleepers plates M+4 density in lieu of existing 85.lbs. rails on CST-9 plates on Assisted and Private Sidings including deep screening and recoupment of deficiency of ballast.	6,95,759/-	13,915/-
3.	Kazipet-Balharshah section: Emergency monsoon requirement-Supply of boulders for P.W.I/ Bellampalli and Mancherial Sections.	77,375/-	1,934/-

టెండర్లు ఐటంల 1, 2లకు టెండరు ఫారం ఒక్కింటికి 265-15 పై (రూపాయలు రెండు వందలు మరియు అరవై అయిదు మరియు పైసలు పదిహేను మాత్రమే)లు మరియు ఐటం నం.3నకు రు.106-05 పై (రూపాయలు ఒక వంద మరియు ఆరు మరియు పైసలు అయిదు మాత్రమే)లను దక్షిణ మధ్య రైల్వేకి చెందిన ఏ రైల్వేస్టేషన్ వద్దనైనా లేదా చీఫ్/డివిజనల్ క్యాషియర్(సే) (బిజి) దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్‌వారికిగాని స్వయంగా చెల్లించి రసీదు ఈ కార్యాలయంనకు దాఖలుపరిచి క్రింది సంతకందారుని కార్యాలయంనుండి పొందిన నిర్ణీత ఫారములందే ఉండవలెను.

ఈ కార్యాలయమునకు నేరుగా చేయబడు చెల్లింపులు అంగీకరించబడవు మరియు ఈ సొమ్ము తిరిగి ఇవ్వబడదు.

2. ధరావత్తుసొమ్ము డిపాజిట్ జతచేయని టెండర్లు పూర్తిగా తిరస్కరించబడును. టెండర్లు తెరుచు సమయంనందే ఐటం నం.2నకు టెండరుదార్లు రాతికంకర నమూనాలను దాఖలుపరచవలెను. లేనిపక్షంలో టెండర్లు తిరస్కరించబడును.
3. టెండరుఫారంల జారీకై అభ్యర్థనలు 9-1-91నాడు సా.5.00 గం. లవరకు అందుకొనబడును. టెండర్లు క్రింది సంతకందారుని కార్యాలయంలో 11-1-91నాడు సా.5.00 గం.లవరకు అందుకోబడును. టెండర్లు క్రింది సంతకందారుని కార్యాలయంలో 11-1-1991నాడు 3 గం.లకు తెరువబడును. ఎవరైన టెండరుదారులు టెండరు తెరుచునమయంలో హాజరుకావచ్చును.
4. టెండరు తెరుచు తేది ఒకవేళ సెలవు దినమైన పక్షంలో టెండరు మరునటి పనిదినమున తెరువబడును.

(సం)సీనియర్ డివిజనల్ ఇంజనీర్(వార్ఫ్)(బిజి),
దక్షిణ మధ్య రైల్వే,
సికింద్రాబాద్.

PUB 587/90-91.

కర్ఫ్యూ నిషేధాజ్ఞలకు వెరవక పాతబస్తీ మదీనసెంటర్‌మీదుగా బిడ్డనెత్తుకుని ఒంటరిగా ఊరికి పయనమై వెడుతున్న గ్రామీణ మహిళ. నిర్జనమైన చార్మినార్ ప్రాంతం.

'సినీ' సమస్యలుతీరుస్తా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, డిసెంబర్ 8:

సామాన్యమానవుడికి వినోదం కల్గించడంలో అందుబాటులోవున్న సినిమా పరిశ్రమ సంక్షోభం ఎదుర్కోవడం మంచిదికాదని, ఆ పరిశ్రమలో వున్న సమస్యలను తీర్చడంకోసం కృషిచేస్తామని కేంద్ర సమాచార ప్రసార, హోంశాఖ సహాయమంత్రి సుబోధ్ కాంత్ సహాయ్ హామీ ఇచ్చారు. శుక్రవారం సాయంత్రం రాష్ట్ర చలనచిత్ర వాణిజ్యమండలి ఏర్పాటుచేసిన సన్మాననభలో మంత్రి మాట్లాడుతూ సినీమాల సెన్సార్ విధానంలో ఎదురవుతున్న విమర్శలను అరికట్టడంకోసం పరిశ్రమలోని వివిధ విభాగాలకు చెందిన నిపుణులతో ఒకకమిటీని ఏర్పాటుచేస్తామన్నారు. దేశంలో చిత్రాలు నిర్మించడంలో అగ్రస్థానంవహిస్తూ, అవార్డు చిత్రాలను కూడా అందిస్తున్న తెలుగుచిత్రపరిశ్రమతోపాటు అన్ని భాషాచిత్రాల అభివృద్ధికి తమ ప్రభుత్వం తప్పక కృషిచేస్తుంది అన్నారు. డాక్యుమెంటరీలపై ఎక్సైజ్‌డ్యూటీని ఎత్తివేయవలసిందిగా అంతకుముందు రాష్ట్ర ఎఫ్.డి.సి. అధ్యక్షులు ఎం.ఎస్.రెడ్డి చేసిన సూచనను మంత్రి దృష్టిలో పెట్టుకుని రేపు రానున్న పార్లమెంట్ సమావేశాల్లో చలనచిత్రాలు, డాక్యుమెంటరీలపైవున్న సమస్యలను కూలంకషంగా చర్చిస్తామని హామీ ఇచ్చారు.

నేడు వీడియో పైరసీ, కేబుల్ టి.వి.ల వ్యవస్థ వచ్చిన తరువాత చిత్రపరిశ్రమ మనుగడకు దెబ్బ తగులుతోందని దీనిని క్రమమార్గంలో పెట్టవలసిన బాధ్యత ప్రభుత్వంపై వుందని రాష్ట్ర చలచిత్ర వాణిజ్యమండలి అధ్యక్షులు విశ్వేశ్వయ్య మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఇదే విషయంపై కేంద్ర చలనచిత్ర అభివృద్ధిసంస్థ అధ్యక్షులు డి.వి.ఎస్.రాజు మాట్లాడుతూ వీడియోలు, కేబుల్ టి.వి.విభాగాలవల్ల చిత్రపరిశ్రమ నష్టపోతున్న మాట నిజమేనని అంగీకరిస్తూ ఆయా విభాగాలకు స్పష్టమైన నియమనిబంధనలను రూపొందించవలసిన అవసరం వుందన్నారు. సినిమా వర్కర్స్‌యూనియన్ అధ్యక్షులు డా.ఎం. ప్రభాకరరెడ్డి సినిమా సెన్సారింగ్ విధానంలో వున్న అవకతవకలనుప మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఫిలింఛేంబర్ ఉపాధ్యక్షులు వి.మధుసూదనరావు, చిత్రనిర్మాత టి.సుబ్బిరామిరెడ్డి కూడా ఈ సమావేశంలో మాట్లాడారు. చలనచిత్ర వాణిజ్యమండలి తరపున జ్ఞాపికను సినిమాటోగ్రఫీ మంత్రికి అందజేశారు.

సత్యాగ్రహం ఆగదు

బిలాస్‌పూర్, డిసెంబర్ 8:

అయోధ్యలో రామాలయనిర్మాణానికి అనుమతించేవరకు అయోధ్యలో సత్యాగ్రహం కొనసాగుతుందని బి.జె.పి. ఉపాధ్యక్షుడు శ్రీ సుందర్‌సింగ్ భండారీ చెప్పారు.

అయోధ్యలో రామాలయనిర్మాణానికి బి.జె.పి. హామీ యిచ్చిందని, దీనిని కాదనే ఏ ప్రతిపాదనకూడా తమ పార్టీ ఒప్పుకోదని ఆయన స్పష్టం చేశారు.

అయోధ్య సమస్యను తమ పార్టీ రాజకీయం చేస్తున్నదనే ఆరోపణను ఆయన ఖండించారు. ఈ సమస్య జాతిగౌరవానికి సంబంధించినదన్నారు.

మండల్ కమిషన్ నివేదిక కులప్రాతిపదికతోకూడినదంటూ ఆయన దానిని తిరస్కరించారు. రిజర్వేషన్లను తాము తిరస్కరించడంలేదని, అయితే రిజర్వేషన్లు ఆర్థికస్థితి ప్రాతిపదికన వుండాలని అన్నారు. రిజర్వేషన్ల కోటా పెంచవలసిన అవసరంలేదన్నారు.

11ఏళ్ల కేసుకొట్టేశారు

(లీగల్ కరస్పాండెంట్)
హైదరాబాద్, డిసెంబర్ 8:

సుమారు 11 ఏండ్లుగా క్రిమినల్ కేసులు పరిష్కారంగాకుండా నిలిపివుంచుతూ అధికారిని సస్పెన్షన్‌లో వుంచిన వ్యవహారంలో హైకోర్టు 7న కేసులను కొట్టివేసింది.

లిడ్‌కాప్‌లో టెక్నికల్ ఆఫీసరుగా ఎస్.వి.రాఘవరెడ్డి 1977 అక్టోబర్ నుంచి 1979 సెప్టెంబర్ 30వరకు డివ్యూటేషన్‌పై పనిచేశారు.

ఆ పీడప తమ అనలుశాఖకు తిరిగి వెళ్లారు. 1981 మే 14న ప్రభుత్వం ఆయనకు మెమో యిచ్చి సస్పెండ్‌చేసింది. కారణం చూపలేదు. ఇప్పటివరకు అలాగే సస్పెన్షన్‌లోనే వున్నారు.1988 జూలై1న రెండుకేసులు ఆయనపై దాఖలయ్యాయి. అవినీతి నిరోధకచట్టం క్రింద అభియోగం మోపారు. ఇంతకూ ఆయన అవినీతి ఏమిటంటే 1979 'మే'లో ప్రభుత్వ జీప్‌ను స్వంత అవసరాలకు వాడుకుని అధికార దుర్వినియోగం చేయడమే!

1981 జనవరి 19న ఎఫ్.ఐ.ఆర్‌లు. నమోదు అయినా అభియోగపత్రం 1988 జూన్ 27న దాఖలయింది. ఫస్ట్ అడిషనల్ చీఫ్‌జడ్జి ఫైలులో ఆ కేసులు ఉదహరించబడివున్నాయి.1989 జనవరి 24న కోర్టు అభియోగాలు తెలిపింది. 1990 లో సాక్షులను విచారించారు.ఇలా 9ఏండ్లుగా ఆ కేసులు తేలలేదు.ఇలా ఆలస్యంచేయడం రాజ్యాంగం ప్రసాదించిన పౌరుక్కులకు భంగకరమని హైకోర్టు న్యాయమూర్తి శ్రీ వై.భాస్కరరావు అభిప్రాయపడుతూ స్పెషల్ జడ్జి ఫైలులోవున్న ప్రొసీడింగ్స్‌ను కొట్టివేశారు. అవినీతినిరోధంకోసం చట్టం ప్రత్యేకంగా చేశారని త్వరగా విచారణ జరపడం దాని లక్ష్యమని స్పష్టంచేశారు. ఇన్నాళ్లుగా అధికారిని వేధించడం సస్పెన్షన్‌లో వుంచడం భావ్యంకాదని వివరించారు.

రైల్వేవ్రాతపరీక్ష వాయిదా

హైదరాబాద్, డిసెంబర్ 8:

నగరంలో ఏర్పడిన ఉద్రిక్తపరిస్థితులు, కర్ఫ్యూ కారణంగా జంటనగరాలలో ఆదివారం (9-12-90) జరగవలసిన రైల్వే ఉద్యోగాల వ్రాతపరీక్షను వాయిదా వేసినట్లు రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డ్ వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్ష ఎప్పుడు జరిగేది తరువాత తెలియజేస్తారు. జంట నగరాలు తప్పించి, మిగతా ప్రాంతాలలో 9వ తేదిన యధాతథంగా పరీక్ష జరుగుతుంది.

ముబారక్ పార్టీ ఘనవిజయం

కెయిరో, డిసెంబర్ 8:

ఈజిప్టు పార్లమెంటు ఎన్నికలలో అధ్యక్షుడు హోస్నీ ముబారక్ నాయకత్వంలోని అధికారపక్షం నేషనల్ డెమోక్రటిక్ పార్టి గెలిచింది.

మొత్తం 444 పార్లమెంటు సీట్లలో 348 సీట్లు ఈ పార్టీ గెలుచుకుంది. లెఫ్టిస్ట్ నేషనల్ యూనియనిస్టు ప్రోగ్రెసివ్ పార్టి 6 సీట్లు, ఇండిపెండింట్లు 83 సీట్లు గెల్చుకున్నట్లు తుదిఫలితాలు బట్టి తెలిసింది. అక్రమాలు జరిగిన కారణంగా తక్కిన 7 సీట్లకు మళ్లీ ఎన్నికలు జరుగుతాయని దేశీయాంగ మంత్రిత్వశాఖ ప్రకటించింది.

ఎన్నికల సందర్భంగా జరిగిన అల్లర్లలో కనీసం 10 మంది చనిపోగా 100 మంది దాకా గాయపడ్డారు.

ఐదుగురుతమిళ తీవ్రవాదుల కాల్చివేత

కొలంబో, డిసెంబర్ 8:

శ్రీలంక త్రికోణమలీ జిల్లాలో శ్రీలంక సైనికులు ఐదుగురు తమిళ తీవ్రవాదులను కాల్చి చంపారు.

అంతకుముందు తమిళ తీవ్రవాదులు ఐదుగురు పౌరులను కిడ్నాప్ చేసుకుపోయి చంపారు.

పథకంప్రకారందాడులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, డిసెంబర్ 8:

హైదరాబాద్ నగరంలో మతకలహాలు తిరిగి రెచ్చగొట్టింది 21 మంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనల పట్ల బి.జె.పి.ఎం. రాష్ట్రశాఖ అధ్యక్షులు శ్రీ జి. కిషన్‌రెడ్డి తీవ్రవిచారం వెలిబుచ్చారు. శుక్రవారంనాడు జరిగిన మతకలహాలు ఒక పథకం ప్రకారం జరిగినవేనని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ఒక పత్రికా ప్రకటనను శ్రీ రెడ్డి విడుదల చేశారు.

ముఖ్యమంత్రి డా.చెన్నారెడ్డి వ్యతిరేకులైన అసమ్మతివాదులు శ్రీ చెన్నారెడ్డిని పదవి నుండి తొలగింపజేయడానికే ఈ పైశాచికచర్యలకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు.

కాంగ్రెస్‌పార్టీవారు తమ స్వార్థ రాజకీయప్రయోజనాలకోసం ఇలాంటి కుటిల పథకాలతో అమాయకప్రజలను బలిపెట్టడం క్షమించరాని నేరమని, గతంలో శ్రీ నాదెండ్ల హయాంలోనూ కాంగ్రెస్‌వారు మతకలహాలు రెచ్చగొట్టినట్లు ఋజువయినట్లు శ్రీ కిషన్‌రెడ్డి వివరించారు.

కేంద్ర హోంశాఖ సహాయమంత్రి హైదరాబాద్ వచ్చిన సమయంలోనే ఈ రకంగా ఘర్షణలు జరగడం ఈ అనుమానాన్ని ధృవపరుస్తున్నదని శ్రీ రెడ్డి అభిప్రాయపడ్డారు.

రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడడంలో విఫలమైన డా.చెన్నా ప్రభుత్వాన్ని వెంటనే డిస్మిస్‌చేసి రాష్ట్రపతి పాలన విధించాలని శ్రీ కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

నగరంలో జరిగిన హింసాత్మక సంఘటనలపై న్యాయవిచారణ జరిపించాలని కూడా ఆయన డిమాండ్ చేశారు.

మూడో రోజు 1200 మంది అరెస్ట్

అయోధ్య, డిసెంబర్ 8:

రామమందిర నిర్మాణం కోసం సత్యాగ్రహంచేస్తున్న 1200 మంది కరసేవకులను శనివారం అరెస్ట్ చేశారు. వీరిలో 14 మంది మహిళలు కూడా వున్నారు. ఈ సంఘటన మినహా సత్యాగ్రహం మూడవ రోజుకు చేరుకున్నా పరిస్థితి ప్రశాంతంగానే వుంది.

ఈ కరసేవకులు ఫైజాబాద్ జిల్లాలోని సుల్తాన్‌పూర్, బస్తీ, ఆజాంగిర్ గంజ్‌కు చెందినవారు. వీరికి ఆదిభద్రిమహాని ఓంకార్‌నంద్ నాయకత్వం వహించారు.

అరెస్ట్‌చేసిన కరసేవకుల్ని 21 బస్సులో తీసుకుపోయారు.

హరిద్వార్‌కు చెందిన స్వామి ప్రకాశానంద ఈ సత్యాగ్రహానికి నాయకత్వం వహించాలి. అయితే అనారోగ్యకారణంగా ఆయన హాజరుకాలేదు. విశ్వ హిందూపరిషత్ సంయుక్త కార్యదర్శి ఆచార్య గిరిరాజ్‌కిషోర్ నాయకత్వం వహించారు.

చెన్నాసర్కార్

(1వ పేజీ తరువాయి)

అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొనివున్న పరిస్థితుల్లో మురా రాజకీయాలకు అతీతుడైన మిమ్మల్ని శ్రీ రాజీవ్‌గాంధీ సి. ఎం. పదవిని నిర్వహించమని కోరితే అంగీకరిస్తారా? అన్న ప్రశ్నకు "రాజీవ్‌గాంధీగారు ఏ ఆదేశం చేసినా స్వీకరించడానికి నేను సిద్ధంగా ఉన్నాను. గతంలో నేను యాక్టివ్ రాజకీయాలకు దూరంగా వుండాలనుకున్నాను. కాని నేటిపరిస్థితుల్లో ఏ విధినైనా నిర్వహించడానికి సంసిద్ధంగా వున్నాను" అన్నారు.

రాష్ట్రంలో నిర్మాణమైన చిత్రాలకు సబ్సిడీ అందడంలేదని విమర్శవుంది.ఈ విషయంలో ఒక నిర్మాత కూడా అయిన మీ అనుభవం ఏమిటి?

"ఈ విమర్శ వాస్తవమైనది. నేను కొత్తప్రభుత్వం నూతన రాయితీలు ఇచ్చిన తరువాత నాలుగుచిత్రాలు నిర్మించాను. ఇంతవరకు ఏ ఒక్కచిత్రానికి నేను సబ్సిడీ పొందలేదు. ఒకటికి పది సార్లు రాష్ట్ర ఎఫ్.డి.సి. తిప్పకోవడమే తప్ప ఏ నిర్మాతకు డబ్బు ఇవ్వడంలేదు" అని విమర్శించారు.

"మీరు పార్లమెంట్‌సభ్యుడిగా ఎన్నికైన తర్వాత మీరు మీ నియోజకవర్గంలో ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడంలో రాష్ట్రప్రభుత్వం సహకారం అందక అసంతృప్తిగావున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి. దీనికి మీ సమాధానం ఏమిటి?" అని ప్రశ్నించగా "ప్రారంభంలో కాదలచిన పనులు ఆగిపోయినమాట నిజమే. కాని ఆ తర్వాత వరుసగా అమలువుతున్నాయి.నేను ఎల క్షన్లసమయంలో ప్రధానంగా మూడువాగ్దానాలు చేశాను. ఏలూరు బైపాస్ రోడ్, పర్మినెంట్ బ్రిడ్జ్, డ్రైనేజీసిస్టం. ఈ మూడుపనులను నేనిప్పుడు చేయిస్తున్నాను" అన్నారు. పార్లమెంట్ సభ్యుడైన సినీనటుడుగా మీరు పార్లమెంట్‌లో చిత్రపరిశ్రమ అభివృద్ధికోసం ఏవిధంగా కృషిచేస్తున్నారు? అన్న ప్రశ్నకు "'గాంధీ' చిత్రం ద్వారా వచ్చిన డబ్బులో మూడున్నరకోట్లు సినిమావర్కర్లకు రావలసివుంది.ఆ డబ్బు ఇంతవరకు వారికి అందలేదు. ఆ విషయం వివాదంలో వుంది.ఆ డబ్బు పరిష్కారంకోసం కృషి చేస్తున్నాను" అన్నారు కృష్ణ.

నర్మెట్టకాల్పులకు నిరసనగా బస్సుకు నిప్పు

మెదక్, డిసెంబర్ 8:(నవవార్త)

నర్మెట్ట పోలీస్‌స్టేషన్ వద్ద బుధవారం జరిపిన పోలీసు కాల్పులకు నిరసనగా తీవ్రవాదులు మెదక్ డిపోకు సంబంధించిన ఆర్.టి.సి. బస్సును శుక్రవారం రాత్రి దగ్ధం చేసినట్లు, పోలీసులకు సమాచారం అందింది.

బస్సు నైట్‌హాల్ట్‌కు వెళ్లుతి వస్తున్నపుడు ఘాయుడులైన తీవ్రవాదుల ముఠా బస్సును ఆపి ప్రయాణీకులను దింపివేసి ఆయిల్ ట్యాంక్ పగులగొట్టి బస్సుకు నిప్పుపెట్టారు. ఇది ఆర్యాగూడెం దగ్గరలో జరిగింది. ఈ సంఘటన తెలియగానే డిపో మేనేజర్, ఆర్టిఓ, పోలీసు అధికారులు ఆ ప్రదేశాన్ని సందర్శించారు. నర్మెట్ట కాల్పులకు నిరసనగా ఈ బస్సును కాల్చినట్లు తీవ్రవాదులు కండక్టర్‌కు ఒక చిటి ఇచ్చి వెళ్లారు. ఈ సంఘటనలో మూడు లక్షల రూపాయల వరకూ ఆర్.టి.సి. నష్టపడినట్లు డిపో మేనేజర్ తెలిపారు.

ఫీల్డ్‌ఆఫీసర్‌పై చైర్మన్ అనుచరులదౌర్జన్యం

మెదక్ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ జగపతి ఆధ్వర్యంలో ఆయన అనుచరులు తమపై దౌర్జన్యంచేసి కొట్టారని, నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీ విజయభాస్కరరావు పోలీసులకిచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

తమ చైర్మన్ జీపుకు సైడు ఇవ్వలేదని, తనను ఆపి చైర్మన్ దూషించారు. ఆయన అనుచరులు తనని కొట్టి అవమానపరిచారని, వారిపై తగినచర్య తీసుకోవాలని శ్రీ భాస్కర్ పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసారు.

మరీ

(1వ పేజీ తరువాయి)

మర్దనలో 100 మందికిపైగా మృతి చెందారని, కాంగ్రెస్ పాలనలో 2 వేల 690 హత్యలు, 572 మానభంగాలు, 740 కిడ్నాప్ సంఘటనలు, 126 సార్లు పోలీసుకాల్పులు, 1890 కత్తిపోటు సంఘటనలు, 306 గృహదహనాలు జరిగాయని ఈవిధమైన కాంగ్రెస్ వైషమ్యాల పాలనలో పూర్తిగా అశాంతి నెలకొన్నదని ఆయన తెలిపారు.

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి, అశాంతి, మత మర్దనలు తదితర వాస్తవ పరిస్థితులను వివరిస్తూ తమ పార్టీ ఎమ్మెల్యేలు, పార్లమెంటు సభ్యులు కేంద్ర హోంశాఖా మంత్రికి ఒక వినతిపత్రాన్ని సమర్పిస్తున్నారని ఆయన చెప్పారు.

